ప్రజాశక్తి

ఆదివారం అనుబంధం

ఫిబ్రవరి 19, 2017

కథా నిలయం
ENTERED
శ్రీకాకుళం

E

KSR02B157 C

ఆకాశ వీధిలో....

వయస్సు లెక్కేలేదు

కాజల్

పల్లవి సుభాష్

అందం అభినయంతో ప్రేక్షకుల మనసు దోచుకునే తారల్లో ఎక్కువ మంది టీనేజ్‌లో ఇండస్ట్రీకి అడుగుపెట్టిన వారే. టాలీవుడ్ టాప్ హీరోలందరూ తమన్నా, కాజల్, లావణ్య త్రిపాఠి, అదా శర్మ, సరాహ్ జోన్స్..ఇలా తమ కంటే సగం వయసున్న తారతో జోడీ కట్టారు. రెండు దశాబ్దాలుగా కొత్త తారలకు కేరాఫ్‌గా మారిన టాలీవుడ్‌లో నిర్మాతలు కూడా కొత్త వారికే ప్రాధాన్యం ఇస్తుండడంతో కాస్త ఏజ్ బారైన హీరోయిన్‌లందరూ తమ ఉనికిని కోల్పోతారనుకున్నారంతా. అయితే కొత్త సినిమాలు ఎక్కువకాలం ప్రేక్షకుల మధ్య నిలబడలేకపోటానికి ఈ కొత్తదనమే కారణమనేది కొందరు నిర్మాతల వాదన. ఏజ్ ఎక్కువైనా యాక్టింగ్ ఎక్స్పీరియన్స్ వుండడంతో అనుష్క, శ్రియ, కాజల్ అగర్వాల్, త్రిషా, నయనతారలకి కొత్త ఆఫర్లు తలుపు తట్టాయి. తేజ దర్శకత్వంలో వస్తున్న ఓ కొత్త చిత్రంలో కాజల్ రానతో జోడీకట్టనుంటే, బాహుబలి-2తో ప్రేక్షకుల ముందుకు రానున్న అనుష్క మరో కొత్త చిత్రం భాగ్‌మతికి ఇటీవలే సైన్ చేసింది. పవన్ కల్యాన్ కొత్త చిత్రం 'కాటమరాయుడు'లో శృతికి అవకాశం దక్కితే, నయనతార, త్రిష తమిళ చిత్రాలతో బిజీ అయిపోయారు. రామ్ చరణ్ కొత్త చిత్రం కోసం మొదట అనుపమ పరమేశ్వరన్‌ని ఎంపిక చేసుకున్నా పాత్ర ప్రాధాన్యం దృష్ట్యా తర్వాత సమంతని ఫైనల్ చేశారట. 'నరుడా డోనరుడా' చిత్రం ద్వారా టాలీవుడ్‌లో అరంగేట్రం చేసింది మూడుపదులు దాటిన మరాఠి నటి పల్లవి సుభాష్.మూడు పదుల దాటిన తారలు కొత్త సినిమా అవకాశాలతోపాటు మంచి రెమ్యునరేషన్‌నీ అందుకున్నారు.

అనుష్క

త్రిష

శ్రియ

నయనతార

KSR023157
కథా నిలయం ENTERED శ్రీకాకుళం

విజేత

జావెలిన్ లాంటి కుర్రాడు



హర్యానాలోని కాన్ద్రా గ్రామస్తుల్లో 400 పైగా బీదకుటుంబాలే. అలాంటి ఓ రైతు కుటుంబంలో 1997 డిసెంబర్ 24న జన్మించాడు నీరజ్ చోప్రా. చదువుకుని కుటుంబానికి ఆసరాగా నిలబడాలని తండ్రి ప్రోత్సహించేవాడు. చదువుతోపాటు స్కూల్‌లో వాలీబాల్ ప్లేయర్‌గా మంచి గుర్తింపు వుంది. అయితే కాస్త బొద్దుగా వుండడంతో బరువు తగ్గేందుకు గ్రౌండ్‌కెళ్లమని బాబాయి సలహా ఇవ్వడంతో ఫిట్‌నెస్ కోసం పానిపట్ శివాజీ స్టేడియానికి వెళ్లేవాడు నీరజ్. పదమూడేళ్ల నీరజ్‌కి అక్కడే స్థానిక ప్రముఖ జావెలిన్ ఆటగాడు జయవీర్ సింగ్ పరిచయమయ్యాడు. 2011 ఫిబ్రవరిలో ఓ వాలీబాల్ సెషన్‌కి వెళ్ళిన జయవీర్ అక్కడ నీరజ్ ఆటతీరు వాలీబాల్‌పై తనకున్న పట్టు ఆశ్చర్యపరిచాయి. అప్పటికే 5.11 అడుగుల ఎత్తున్న నీరజ్‌ని జావెలిన్ నేర్చుకోమని సలహా ఇచ్చాడు జయ్‌వీర్. అతని ప్రేరణతో జావెలిన్‌లోకి ప్రవేశించాడు నీరజ్. ధృఢత్వం కోసం ప్రత్యేక ఆహారం తీసుకోవడం తనకి సాధ్యపడేది కాదు. పానిపట్‌లో తనుండే గ్రామం నుంచి స్టేడియానికి 17 కి.మీ ప్రయాణించాలి. తల్లిదండ్రులిచ్చే డబ్బు ప్రయాణ ఖర్చులకే సరిపోయేది కాదు. ఒక్కోసారి తన గురించి తెలుసుకున్న కొందరు బస్సు డ్రైవర్‌లు ఉచితంగా బస్సు ఎక్కించుకుంటే మరికొందరు బైక్‌పై లిఫ్ట్ ఇచ్చేవారు అదీ లేకపోతే కాలినడకనే వెళ్లేవాడు.

మిల్కాసింగ్, పిటి ఉష, వికాస్ గౌడా, లలితా బబ్బర్ అథ్లెటిక్స్ ప్రపంచం గుర్తుంచుకున్న భారతీయ క్రీడాకారుల పేర్లలో కొన్ని. ఇప్పుడు ఈ చిన్న లిస్ట్‌లో మరొకరి పేరు కూడా చేరిపోయింది. జావెలిన్ త్రోలో ప్రపంచ రికార్డు నమోదు చేసిన నీరజ్ చోప్రా అథ్లెటిక్స్‌లో భారత్‌కు మరింత గౌరవం తెచ్చాడు. 19 ఏళ్లకే ఏ లెవెల్లోనైనా చాంపియన్‌గా నిలచిన మొదటి భారతీయ అథ్లెట్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. పోలండ్‌లో జరిగిన ప్రపంచ చాంపియన్‌షిప్‌లో అండర్-20 విభాగంలో స్వర్ణంతో ఈ ఫీట్ సాధించాడు. సీనియర్ ఆటగాళ్లకి గట్టి పోటీనిస్తున్నాడు. 2020లో టోక్యో ఒలింపిక్స్, కామన్‌వెల్త్ క్రీడల్లో నంబర్-1 లక్ష్యంగా సాధన చేస్తున్నాడు.

ఒక్క త్రో...

2012లో లక్నోలో జరిగిన అండర్-18 నేషనల్ జూనియర్ చాంపియన్‌షిప్‌లో 68.46 మీటర్ల దూరం విసరడంతో తనకి జూనియర్స్ విభాగంలో జాతీయస్థాయి క్రీడాకారుడిగా గుర్తింపు వచ్చింది. 2013లో జరిగిన నేషనల్ యూత్ ఛాంపియన్‌షిప్‌లో రెండో స్థానంలో నిలిచిన నీరజ్‌కి అదే సంవత్సరం ఉక్రెయిన్‌లో జరిగిన ఐఎఎఫ్ ప్రపంచ యూత్ ఛాంపియన్‌షిప్ జట్టులో ఆడే అవకాశం లభించింది. ఆ పోటీలో ఓడినా పదిహేనేళ్లకే జావెలిన్‌లో అద్భుతమైన ఆటతీరుతో 19వ స్థానాన్ని దక్కించుకున్నాడు. 2014లో నేషనల్ ఏజ్ గ్రూప్ పోటీల్లో 76.50 మీ. త్రోతో జావెలిన్‌లో భారతీయ క్రీడాకారుల పూర్వ రికార్డులని తిరగరాశాడు. తొలిసారిగా జూనియర్స్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని బంగారు పతకాన్ని సాధించడం తన కెరీర్‌ని మలుపు తిప్పింది. సీనియర్లు ఉపయోగించే జావెలిన్‌లని విసరగలిగే సామర్థ్యాన్ని నీరజ్‌లో గమనించిన సింగ్ తన లక్ష్యాన్ని 2015లో అండర్-20 పోటీల దిశగా నడిపించాడు.

అదే సంవత్సరం జాతీయ స్థాయి క్రీడల్లో సీనియర్స్ విభాగంలో భారతీయ ఆటగాడు రాజేంద్ర సింగ్‌ని ఓడించి చైనాలోని ఉహాన్‌లో జరిగిన ఏషియన్ ఛాంపియన్‌షిప్‌లో ఆడే అవకాశాన్ని దక్కించుకున్నాడు. అతిపిన్న జావెలిన్ క్రీడాకారుడిగా గుర్తింపుతోపాటు ఈ పోటీల్లో తొమ్మిదో స్థానంలో నిలిచాడు. అదే నెలలో చెన్నయ్‌లో జరిగిన ఇంటర్ స్టేట్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొని 2015 సంవత్సరానికిగాను యు-20 విభాగంలో నాలుగో స్థానాన్ని దక్కించుకున్నాడు. పాటియాలాలో చదువుకుంటూనే సాధన కొనసాగించాడు. ప్రఖ్యాత ఆటగాళ్ల వీడియోల్ని చూస్తూ మెళకువల్ని నేర్చుకున్నాడు.

కొత్త రికార్డు

2015లో డిసెంబర్ 31న పాటియాలాలో జరిగిన ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్‌షిప్‌లో 81.04 మీ. త్రో జాతీయస్థాయి జూనియర్ రికార్డుతోపాటు 2015 అండర్-20 విభాగంలోనూ ప్రముఖ స్కోర్‌గా నిలిచిపోయింది. ఆరు వారాల వ్యవధిలోనే మరో లక్ష్యం దిశగా ప్రయాణమయ్యాడు నీరజ్. ఇండియన్ డిప్యూటి ఛీఫ్ కోచ్ రాధాకృష్ణ నయర్ శిక్షణలో సౌత్ ఏషియన్ పోటీల్లో 82.23 మీ. జావెలిన్ త్రోతో సీనియర్ల రికార్డుని బద్దలు కొట్టి అండర్-20 విభాగంలో ప్రపంచ స్థాయి క్రీడాకారుడిగా ఎనిమిదో స్థానంలో నిలిచాడు. నీరజ్ కెరీర్‌లో అది వ్యక్తిగత ఉత్తమ స్కోర్‌గా నిలిచిపోయింది. అక్టోబర్‌లో పోలండ్‌లో జరిగిన ప్రపంచ అండర్-20 విభాగంలో 86.48 మీ. త్రోతో బంగారు పతకాన్ని గెలుచుకుని సీనియర్ విభాగంలోనూ ఉత్తమ అథ్లెట్‌గా నిలిచాడు. ఆ తర్వాత అనుకోని విధంగా వెన్నెముకకి కలిగిన గాయం కారణంగా రియోలో గెలవలేకపోయినా రాబోయే ఒలింపిక్స్‌లో ట్రినిడాడ్‌కి చెందిన కెస్‌హోర్న్ వాల్కట్ స్కోర్‌ని తిరగరాసే లక్ష్యంతో సాధన చేస్తున్నాడు నీరజ్.



ఇండెక్స్

ఆకాశ వీధిలో...

విశేషం..................3
అద్దం లాంటి శిల్పి

స్టార్........4
మొహెంజోదరో అందం

నవ్వుల్ పువ్వుల్......... 5

వింత లోకం...........10
లాటరీ కష్టాలు

సేవ.............. 11
ఓ నిండు కుటుంబం

కవిత్వమ్...............14
ఎర్రెర్రని ఎరుపు

తెలుసా..................15
అమ్మ భాషే ముద్దు

అట్టమీది కథ...6

నా కళ్లతో - 12
ఇదో పాజిటివ్ యాత్ర

కథ..... 16
అంకురం

కొత్త పుస్తకాలు 19
భారతంలో బంధాలకు మరో కోణం

రుచి.......................21
కొబ్బరి రాగి బర్ఫీలు

బాల నేస్తాలు..............23
పచ్చ అనకొండ

పద వికాసం.....
....24

మెనూ కార్డ్ నిరసన

యాక్సిడెంట్ వల్ల ఒక కాలు పూర్తిగా తొలగించినా ఆర్టి ఫీషియల్ లెగ్‌తోనే బ్యాడ్ మింటన్ ఆటలో గొప్పగా రాణిస్తుండడం గొప్ప క్రీడా స్ఫూర్తి. స్కూలు పిల్లలుగా నటించి బాగా మెప్పించిన బాలీవుడ్ స్టార్స్ ఫోకస్ బాగుంది. 'పా'లో బిగ్ బీ గ్రేట్. నాలుగేళ్ల ప్రాయంలోనే వెయ్యికి పైగా పిల్లల పుస్తకాలు చదివేసిన దాలోమా హరియల్ స్టోరీ ఆకట్టుకుంది. నాజర్ బుర్రకథా గొప్పతనాన్ని మరోమారు గుర్తుచేసుకునే అవకాశం కలిగించినందుకు అభినందనలు. గడ్డి మొక్కలతో ఫొటో సింథసిస్ సూత్రాన్ని అన్వయిస్తే వచ్చే మార్పును పచ్చరంగుల డిజైన్ మొక్కల్ని సృష్టించిన సైంటిస్టుల ఆలోచనకి జోహార్లు. ప్రకృతిలో కనిపించే కొన్ని వింత గుహలు, సొరంగాలు, భారీ చెట్టు తొర్రలన్నీ అందమైన అధునాతన గృహాలుగా మార్చుకోవడం విచిత్రంగా కనిపించింది. 12 ఏళ్లకే ఏడడుగుల ఎత్తున్న రాబర్ట్ ఫ్లూటర్ బాస్కెట్ బాల్ కింగ్ అవడం ఖాయం. యు.ఎస్ ప్రెసిడెంట్‌కే ఓ కేఫ్ మెనూ కార్డుద్వారా నిరసన చెప్పడం వింతల్లో వింత

-టి.సత్యనారాయణ మూర్తి, విశాఖపట్నం.



నాన్ స్టాప్ నానీ

ఈగ చిత్రంతో ప్రేక్షకుల మదిలో నిలచిన నాని టొరంటో, ఫిలిం ఫేర్ క్రిటిక్స్ అవార్డు అందుకోవడం నాని నటనకు గుర్తింపు రావడం అభినందనీయం. ప్రముఖుల అభిప్రాయాలతో సహా ప్రేమ గురించి చక్కగా వివరించిన పెళ్లిళ్ల ప్రేమలు అట్టమీది కథ బాగుంది. యువత ఆలోచనాతీరుపై విశ్లేషణ ఆకట్టుకుంది. పచ్చటి ఇల్లులో సోలార్ సురేష్ అభినందనీయుడు.

తను అందరికీ స్ఫూర్తిగా మారాలి. పచ్చని చెట్టు నీడలో చల్లదనం ఎలా వుంటుందో సోలార్‌తో ఎలాంటి ప్రయోగాలు చేయవచ్చునో తెలియ చేశారు. చిత్తలూరి గోడమీది సీతాకోక చిలుక కథానిక బాగుంది.

-సోమల, చిత్తూరు జిల్లా.

రైతు కట్టిన మ్యూజియం

యువత వ్యవసాయానికి పూర్తిగా దూరమవుతున్న నేటి రోజుల్లో చదువుకుని వ్యవసాయాన్ని వృత్తిగా చేపట్టిన సయ్యద్ ఘనీకి హ్యాట్సాఫ్ ఆఫ్. సేంద్రీయ వ్యవసాయ విధానాలను, విత్తనాలను ఇతర రైతులకి చేరువ చేసేందుకు మ్యూజియాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం. లాహిరి లాహిరి లాహిరిలో శీర్షికన వచ్చిన రకరకాల పడవ ప్రయాణాలు ఆకట్టుకున్నాయి. బ్రిటన్‌కు చెందిన హెథర్ ఆక్రాయిడ్, డాన్ హార్వేలు గడ్డి పరకలతో సృజించిన చిత్రాలు, రహస్య గ్రంథాలయాలు, ప్రకృతి ఇల్లు అబ్బుర పరిచాయి. అభాగ్యుడు కథ, ముప్పై ఏళ్ల దత్తపుత్రులు, పొడుగాట, నాలుగేళ్లకే వెయ్యి పుస్తకాలు బాగున్నాయి. నవ్వుల్ పువ్వుల్ నవ్వు తెప్పించాయి.

-దేవి, విజయవాడ

సంచికపై మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా: స్నేహ, ప్రజాశక్తి, డోర్ నెం: 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-520002.
మెయిల్ అడ్రస్: snehaweekly.praja@gmail.com

విశేషం



అద్దం లాంటి శిల్పి

అనీష్ కపూర్ 1954 మార్చి 12న అప్పటి బొంబాయిలో జన్మించాడు. తండ్రి హిందూ పంజాబీ. తల్లి యూదు జాతీయురాలు. ఆమె నెలల వయస్సులో ఉన్నప్పుడే వారి కుటుంబం బాగ్దాద్‌కు వలస వచ్చారు. అనీష్ తాతయ్య పూనేలో యూదుల గాయకుడిగా పనిచేస్తున్నందున ఆమె భారతీయ యూదుగానే పెరిగింది. ఆ సమయంలో ముంబైలో యూదు జాతీయులు అత్యధికంగా ఉన్నారు. అనీష్ కపూర్ తండ్రి ఇండియన్ నేవీలో హైడ్రోగ్రాఫర్. డెహ్రాడూన్‌లోని డూన్‌లో ఉన్న బాయ్స్ బోర్డింగ్ స్కూలులో చదివేవాడు కపూర్. అక్కడి చదువు, వాతావరణం నచ్చకపోవడంతో తన ఇద్దరి సోదరులతో కలిసి ఇజ్రాయెల్‌లోని కిబుత్స్ నగరానికి వెళ్లాడు. అక్కడ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో చేరాడు. కానీ లెక్కలు చేయడం అతనికి చాలా కష్టమైనందున 6 నెలల్లోనే ఇజ్రాయెల్ వదిలిపెట్టాడు. చిన్నతనం నుంచి తనకు కళలపై మక్కువ. 1973లో బ్రిటన్‌లోని హార్నసీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్, చెల్సియా స్కూల్ ఆఫ్ ఆర్ట్ అండ్ డిజైన్ స్కూలులో చేరాడు. అక్కడున్న బ్రిటిష్ రోమనిక్ కళాకారుడు పాల్‌నిగ్ అనీష్ రోల్‌మోడల్. ఆయన దగ్గర సలహాలు తీసుకునేవాడు. 1979లో వోల్వర్హాంప్టన్ పాలిటెక్నిక్ కాలేజీలో లెక్చరర్‌గా, 1982లో ఇంగ్లాండులోని అతి పెద్ద కళా సేకరణలలో ఒకటైన లివర్‌పూల్‌లోని వాకర్ ఆర్ట్ గ్యాలరీలో ఆర్టిస్ట్‌గా చేశాడు. చదువు పూర్తి కాగానే లండన్‌లోనే స్థిరపడ్డాడు. కపూర్ జర్మనీలో పుట్టిన చారిత్రక కళా నిపుణురాలు సుసాన్‌ను వివాహమాడాడు. వారికి ఇద్దరు పిల్లలు.

ఒకరికి కనిపించేలా ప్రపంచం మరొకరికి కనిపించదు. ఎంత వివరిస్తున్నా అది పట్టదు. అనీష్ కపూర్ కళ్లతో చూసే ప్రపంచం కూడా అలాంటిదే కానీ అది అందరికీ అర్థమవుతుంది. తానేం చెప్పదలచుకున్నాడో అతడి శిల్పాల్లో స్పష్టంగా తెలుస్తుంది. అది అంతులేని శూన్యమైనా... లోలోనికి తోసుకుపోయే మనసు లోతైనా ఇట్టే అర్థమైపోతుంది. అద్దంలో ప్రతిబింబంలా స్పష్టంగా ఆయన కళాహృదయం వీక్షకుడికి తెలుస్తుందన్నందుకే అనీష్ ప్రపంచ కళాకారుడైపోయాడు. అతడి కళ విశ్వజనీనమైపోయింది. మన భారత సంతతికి చెందిన అంతర్జాతీయ శిల్పి అనీష్ కపూర్ విశేషాలివే..



అధునాతన శిల్పి

మొదటగా 1980లో జియోమెట్రిక్, బయోమార్ఫిక్ ఆకారాల్లోని శిల్పాలను తయారుచేసేవాడు. వీటికి సులువుగా లభించే గ్రానైట్, సున్నపురాయి, పాలరాయి, రంగులు, ప్లాస్టర్‌లాంటి సాధారణ పదార్థాలను ఉపయోగించేవాడు. క్రమేణ కాంతివంతమైన రంగుల్ని మేళవించి అనేక సింబాలిక్ శిల్పాలు తయారుచేస్తూ లండన్‌లో శిల్పకళా రీతిలో కొత్త ఒరవడికి తెర తీశాడు. 'వాయిడ్' పేరిట ఆయన రూపొందించిన శిల్పానికి చాలా పేరొచ్చింది. ఓ ప్రదర్శనశాల మధ్యన ఏర్పాటు చేసిన మరో శిల్పాన్ని ఒకేసారి సాంతం చూడలేం. ఒక్కో మార్గంలో, ఒక్కో మలుపులో కొంత భాగం కనిపిస్తుంటుంది. క్లౌడ్ గేట్ (2006), షూటింగ్ ఇన్‌టూ ది కార్నర్ (2009), సీ కర్వ్ (2009), తౌజెండ్ నేమ్స్ వంటి శిల్పాలు ఆయన ప్రఖ్యాతిని పెంచాయి.

ప్రారంభ దశలో శిల్పాలను ఒకే రంగుతో చేసినా క్రమేణ పొడి రంగులను ఉపయోగించి ముదురు రంగుల్లోనూ తయారుచేయడం ఆరంభించాడు. ఒక బొమ్మను తయారు చేద్దామని ప్రారంభించినప్పటికీ అతని మెదడులో మెదిలే ఆలోచనలతో రకరకాల బొమ్మలను తయారు చేసేవాడు. తనకంటూ ఓ సింబాలిక్‌గా అందరికీ గుర్తుండిపోయేలా ఏదైనా చేయాలనే తపన అతనిలో పెరిగింది. తొలుత నేల మీద వేసే బొమ్మలు గోడమీద చిత్రించేవాడు. 1987 నుంచి రాతిపై శిల్పాలు చేయడం ఆరంభించాడు.

స్కై మిర్రర్

అనీష్ ఎన్నో స్కై మిర్రర్‌లను తయారుచేసి ప్రత్యేకతను చాటుకున్నాడు. 1995 నుంచి స్టెయిన్‌లెస్ స్టీల్ శిల్పాల్ని తీర్చిదిద్దడం ప్రారంభించాడు. అది ఎలా ఉంటుందంటే అద్దం కంటే బాగా ప్రతిబింబిస్తుంది. స్టెయిన్ స్టీల్‌పై ఆకాశ ప్రతిబింబమేగాక పర్యాటకులు, పరిసరాలు కూడా కనబడేటట్లు తయారుచేశాడు. ఆయన తయారు చేసిన ఆకాశ దర్పణాలు బ్రిటన్‌లో అనేక పబ్లిక్ ప్లేస్‌ల్లో ఉంచారు. వీటిని చూడటానికి వచ్చిన జనంతో ట్రాఫిక్‌జామ్ అయిన సందర్భాలెన్నో ఉన్నాయి. తను చేసిన 10 మీటర్ల వెడల్పు, 23 టన్నుల బరువున్న స్కై మిర్రర్‌ను న్యూయార్క్‌లోని రాక్‌ఫెల్లర్ సెంటర్‌లో ప్రదర్శించారు. ప్రపంచం తలకిందులుగా ఉన్నట్లు భ్రమింపజేసే 3 అద్దాలను కలిపి ఒకటిగా చూపుతున్న స్కై మిర్రర్‌ను 2010లో కెన్సింగ్‌టన్ గార్డెన్‌లో ప్రదర్శించారు. 2011 సెప్టెంబరు 11న వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై జరిగిన దాడిలో చనిపోయిన బ్రిటీషు ప్రజలకు గుర్తుగా ఉంచిన స్మారక చిహ్నం రూపొందించిందీ అనీషే. అది మరో స్కైమిర్రర్. బ్రిటన్‌లో నాటింగ్హామ్‌లో ఏర్పాటు చేశారు. 110 టన్నుల అద్దంతో తయారుచేసిన స్టెయిన్‌లెస్ స్టీల్ శిల్పాన్ని షికాగోలోని మిలీనియం పార్క్‌లో శాశ్వతంగా ఏర్పాటుచేశారు.

అవార్డులు

1991లో టర్నర్ పురస్కారం, 1999లో యూనివర్సిటీ ఆఫ్ వోల్వర్హాంప్టన్ పురస్కారం, 2012లో పద్మభూషణ అవార్డు, 2014లో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ పట్టా, 2013లో బ్రిటన్ నైట్‌హుడ్, 2017 జెనెసిస్ అవార్డే కాక మరెన్నో గౌరవాల్ని అందుకున్నారు. భవిష్యత్తులో పూర్వ కాలం అద్భుతాలుగా చెప్పే బాబిలోనియాలోని వేలాడే ఉద్యానవనాలు, బాబెల్ టవర్‌ను కూడా శిల్పాలుగా మలచాలనే ఆలోచనలో ఉన్నారు అనీష్ కపూర్. 'నేను చెప్పడానికి ఏమి లేదు' అని తన కళ గురించి ప్రస్తావించే అనీష్ ఒక్కో కళాఖండంలో చాలా విషయాన్నే చెప్పేస్తుంటారు.

– ఇహశ్రీ

మొహెంజోదరో అందం

మొహెంజోదరో భారతీయ పూర్వ సంస్కృతికి పుట్టినిల్లు. ఆ నేపథ్యం నుంచి ఓ కథ చిత్రమైతే... కథానాయకురాలి చుట్టూతా కథనం నడిస్తే... హీరోయిన్ ఎవరవ్వాలి. పూజా హెగ్డే సరిపోతుంది. అందుకే అంత గొప్ప ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కించు కుంది. సినిమా విజయాప జయాలు పక్కనబెడితే అప్పుడే వికసి స్తున్న కెరీర్‌లో అంత పెద్ద చిత్రం రావడం పెద్ద విషయమే. దక్షిణాదిన తెరంగేట్రం చేసి బాలీవుడ్ బిగ్గీల్లో నటిస్తోన్న ఈ తుళుఅందం, అభినయం గురించి కొన్ని వివరాలు..

పూజ హెగ్డే తల్లిదండ్రులు మంజునాథ్ హెగ్డే, లతా హెగ్డే, సోదరుడు రిషబ్ హెగ్డే. వీరిది కర్ణాటకలోని మంగుళూరు దగ్గరున్న ఉడిపి. కానీ పూజ పుట్టి పెరిగింది మాత్రం ముంబైలోనే.

- తన మాతృభాషయైన తుళుతోపాటు కన్నడ, హిందీ, మరాఠీ, ఇంగ్లీషు భాషల్లో ఆమె మాట్లాడగలదు. సోదరుడు రిషబ్ డాక్టరుగా పనిచేస్తున్నాడు.
- కాలేజీలో చదివేటప్పుడు తల్లి నిర్వహిస్తున్న నెట్‌వర్క్ మార్కెటింగ్ వ్యాపార వ్యవహారాలు తానూ చూసుకునేది.
- పూజా ఎం.కాం చదివింది. ఇంటర్ కాలేజీ నిర్వహించిన ఫ్యాషన్ షోల్లో, డ్యాన్స్ పోటీల్లో పాల్గొనేది.
- పూజా 2009 మిస్ ఇండియా పోటీల్లో పాల్గొంది. కానీ మొదటి రౌండ్‌లోనే వెనుదిరగాల్సి వచ్చింది. నిరాశపడకుండా తిరిగి 2010లో పాల్గొని మిస్ యూనివర్స్ పోటీల్లో రన్నరప్‌గా నిలిచింది.
- 2012లో 'మూగముడి' సినిమాతో తమిళ చిత్రసీమలోకి అడుగు పెట్టింది. ఈ చిత్రంలోని తమిళ డైలాగులను ఇంగ్లీషులోకి రాసుకొని ప్రాక్టీసు చేసింది. తన మాతృభాషైన తుళును కూడా వాడుకుంది.
- మూగముడి సినిమా విడుదలకు ముందు భారీ అంచనాలు వేసుకున్నా తర్వాత అనుకున్నంతగా విజయం సాధించలేదు. అందువల్ల పూజా టాలెంట్ పూర్తిగా తెలియకుండా పోయింది.
- 'ఒక లైలా కోసం' చిత్రం ద్వారా తెలుగు చిత్ర అభిమానులకు పరిచయమైంది.
- 2014లో 'ముకుంద' ద్వారా పేరొచ్చింది. అందులో 'గోపికమ్మా...' పాటలో గోపికలా ఆమె వేషధారణతో అందర్నీ ఆకట్టుకుంది.
- 2016లో అశుతోష్ గోవారికర్ దర్శకత్వంలోని ప్రేమకథ 'మొహెంజోదారో' చిత్రంతో బాలీవుడ్‌లో అడుగు పెట్టింది. హృతిక్ రోషన్ సరసన నటించింది.
- పూజా నటించిన ప్రకటనలు చూసి అశుతోష్ భార్య తన భర్తకు చెప్పి మొహెంజోదారో సినిమాలో అవకాశం ఇప్పించింది.
- తను ఒకసారైనా హృతిక్‌తో నటించాలనుకునేదట. ఆ కల ఈ పెద్ద ప్రాజెక్ట్ ద్వారా రావడంతో ఆనందం రెట్టింపైంది.
- రణబీర్ కపూర్‌తో కలిసి రెండు వాణిజ్య ప్రకటనలు చేసింది.
- పూజా చిన్నతనంలో ఉన్నప్పుడు పోస్ట్‌మ్యాన్ కావాలనుకుంది. కారణం ప్రశాంతంగా ఉద్యోగం చేసుకోవచ్చనేది ఆమె ఆలోచన. అప్పుడప్పుడూ లాయర్ కావాలనుకునేదట. కానీ యాక్టర్ కావాలని ఎప్పుడూ అనుకోలేదట.
- పూజాకు ప్రపంచమంతా తిరిగి ప్రయాణించడం చాలా ఇష్టం. అందుకే ప్రతి సంవత్సరం కొత్త కొత్త ప్రదేశాలకు వెళ్తుంటుంది. ఆ అలవాటే తన కెరీర్‌కు బాగా ఉపయోగపడిందంటుంది పూజా.
- పూజాకు ఎవరైనా తన పేరు చివరనున్న హెగ్డే సరిగా పలకకుంటే చాలా కోపమట.
- ఆమె ముంబాయిలో పెరిగినా తన స్వస్థలం ఉడిపి అంటే చాలా ఇష్టం. ఇప్పటికీ అక్కడ తమ బంధువులున్నందున సంవత్సరానికొకరి వెళ్తుం టుంది.
- ఆమెకు తీరిక సమయం దొరికితే చాలు టీవీ చూస్తూ గడిపేస్తుందట.
- పూజా భరతనాట్యం కళాకారిణి కూడా.
- ఇంట్లో తుళు భాషలోనే మాట్లాడుతుంది.
- అల్లు అర్జున్ సరసన 'డిజె.. దువ్వాడ జగన్నాథం' సినిమాలో నటిస్తోంది.
- హ్యారీపోటర్ సినిమాలంటే ఇష్టం. హ్యారీపోటర్ కళ్లద్దాలతో ఫొటోలకు పోజులిచ్చింది కూడా.
- దిగ్గజ బాక్సర్ మహమ్మద్ అలీకి వీరాభిమానురాలైన పూజా జిమ్‌ను అస్సలు మిస్సవ్వదు. అది షూటింగ్ లొకేషన్ అడవుల్లో ఉన్నా కూడా. తప్పకుండా వ్యాయామం చేయాల్సిందే.
- నటులలో హృతిక్ రోషన్, అమీర్‌ఖాన్, మాధురి దీక్షిత్ సంగీతంలో రెహమాన్ పాటలంటే చాలా ఇష్టం.
- టెన్నిస్‌తో పాటు క్రికెట్ బాగా చూస్తుంది. రోజర్ ఫెదరర్, రాహుల్ ద్రావిడ్‌కు వీరాభిమాని.

నవ్వుల్ - పువ్వుల్

కిసుక్కు

టీచర్ : చింటూ నీకు తెలిసిన కొన్ని దేశాల పేర్లు చెప్పు?

చింటు : సందేశం, ఉపదేశం, ఆదేశం.

◆◆◆

బుద్ధిమంతుడు

ఇంటి ఓనర్ : అదేంటయ్యా...తాడు, నీళ్ల తీసుకుని ఎక్కడికెళుతున్నావ్?

వెంగళప్ప : మీరే కదా బైటి కెళ్లేటప్పుడు ఫ్యాన్ కట్టేసి, లైట్స్ ఆర్పి వెళ్లమన్నారు.



మూగ ఆఫర్

శిరీష : ప్రముఖ ఛానెల్ నుంచి టీ వీ సీరియల్‌లో నటించే ఆఫర్ వస్తే వద్దన్నావట??

పంచముఖి : మూడేళ్ల పాటు మూగ పాత్రలో చేయమన్నారు....!!!!

మెన్ నాట్ అలోడ్

వెంకట్ : రేయ్ టైమ్ ఎంతైంది??

వెంగళప్ప : ఏమో తెలీదు...

వెంకట్ : అదేంటి పక్కనే వాచ్ వుందిగా చూసి చెప్పు

వెంగళప్ప : అది లేడీస్ వాచ్ కదా మరి నాకు టైమ్ ఎలా తెలుస్తుంది.

కిసుక్కు చిత్రం

నన్ను ఓ ఫొటో తీసుకోండహే..

జవాబ్ నహీ

సురేష్: చీతాకు ఇష్టమైన ఆహారమేంటి?

నరేష్: ఫాస్ట్ ఫుడ్.

రంగం: వ్యోమగాములకు కీబోర్డులో ఇష్టమైన చోటేది?

లింగం: 'స్పేస్ బార్...! బతికుంటేగా.....!!!

◆◆◆

నర్స్ : ఒక పేషెంట్‌తో... మిమ్మల్ని డాక్టర్ రేడియాలజీ విభాగంలోకి తీసుకు రమ్మన్నారు. త్వరగా రండి...

పేషెంట్ : పదండి నేను కూడా రేడియోలో పాటలు విని చాలా రోజులైంది.

నాకు నచ్చిన చిత్రం



ఇల్లస్టేటర్- పావెల్ కుజిన్స్కి (క్రెడిట్స్)

సేకరణ - ఆర్.లక్ష్మణరావు, విజయనగరం

అట్టమీది కథ



పక్షిలా మేఘాల్లో తేలిపోవాలని ఆకాశ వీధి అంచుల్లో చక్కర్లు కొట్టాలని మనిషి ఊహ. ఆ ఊహకు రెక్కలు తొడిగి అనేక కల్పనలు చేసుకున్నాడు. మైనం రెక్కలు తగిలించుకుని సూర్యుని అందుకోవాలనుకున్న గ్రీకు వీరుడు ఇకారస్ కథ నుంచి మన జానపదాల్లోని ఎగిరే కీలుగుర్రాల వరకు కనిపించే ప్రతి కథా ఎగరాలనుకున్న మనిషి బలమైన కాంక్షకు ప్రతిబింబాలే. వేల ఏళ్లుగా ఆ ఆకాంక్షను నిజం చేసుకునే ప్రయత్నాలు జరిగి చివరకు మనం విమానాల్లో సుదూరాలకు ఎగిరిపోతున్నాం. ఆకాశ వీధిలో... దూసుకుపోతున్న ఆ లోహ విహంగాల గురించే ఈ వారం అట్ట మీది కథ.

ఆకాశ వీధిలో...

- కాకర్లమూడి విజయ్ కుమార్

గాలిలో ఎగరడం, తేలడం, ఈదడం కంటే హాస్యాస్పదమైనది, వెర్రిది ఇంకేదైనా ఉందా అని పద్దెనిమిదో శతాబ్దపు ప్రారంభంలో ఒక రచయిత ప్రశ్నించాడు. అతను ప్రశ్నించాడు గానీ అదే సందేహం మొత్తం మానవాళిలో ఉండి వుంటుంది. 1787లో అంటే మోంట్‌గాల్ఫియర్ సోదరులు మొట్ట మొదటిసారి తమ గాలి బుడగలో గాలిలో తేలే నాటికి సంవత్సరం ముందు అన్నమాట, జోసఫ్ లాలండే అనే అతను అసలు మానవుడు గాలిలో తేలే ప్రసక్తే సంభవం కాదని తీర్మానించాడు.

గాలి.. ఊపిరి పీల్చడానికి తప్ప మరోలా ఉపయోగపడనిది.

పెను గాలి.. ప్రళయం, విధ్వంసం తప్ప మరోలా అర్థం లేనిది.

చిరుగాలి, పైరగాలి.. భావుకతలో తప్ప మరోలా అర్థం కానిది.

కానీ, నిలవడానికి ఆధారం లేనిదీ, నడవడానికి అనువు కానిదీ, స్థిరత్వం అన్న విశేషణానికి వ్యతిరేకమైనదీ అయిన గాలిలో ప్రయాణం అసలు ఊహకు కూడా అందేది కాదు...మనిషి ఎగిరే పక్షిని చూసే వరకూ.

విశాలంగా రెక్కలు విప్పుకుని ఆకాశంలో రాజసంగా ఎగిరే గ్రద్దని చూసినా, ఉన్న చోటి నుండి రెక్కలల్లార్చి అమాంతం ఆకాశంలోకి దూసుకుపోయే పికిలిపిట్టని చూసినా మనిషి కలలు కూడా రెక్కలు కట్టుకుని ఎగురుతుండేవి.

జీవుల ఆవిర్భావంలో ఒక విశేషం వుంది. వెన్నెముక గల ప్రతి జాతిలోనూ గాలిలో ఎగిరే ఒక జీవి వుంది. అంటే ప్రతి జీవి గాలిలో ఎగిరే ప్రయత్నం చేస్తూనే వుంది. చేపలు మామూలుగా నీళ్లలోనే ఉన్నా, ఎక్సో సీటస్ అనే రెక్కలు గల చేప ఒకటి వుంది. ఉభయచరాలలో ఎగిరే కప్ప (రాకోఫోరస్), సరీసృపాలలో ఎగిరే తొండ (డ్రాకో) కూడా ప్రయత్నాలు చేశాయి. ఇక పక్షులు ఎలానూ ఎగురుతూనే వున్నాయి. అయితే, వాటిలో కూడా ఎగరలేని పక్షులు (ఉష్ట్ర పక్షి), రెక్కలు లేని పక్షి (కివి) వున్నాయి! క్షీరదాలలో గబ్బిలం ఎగరడంలో విజయం సాధించింది. ఇన్ని చూసిన మనిషికి గాలి ప్రయాణం అంటే ఆసక్తి కలగడం అతిశయోక్తి కాదు కదా.



జెప్పెలిన్

మనిషికి వీలు చిక్కలేదు గానీ, గాలిలో ఎగరాలనే ఆశ మాత్రం గాలిలో గిరికీలు కొడుతూనే వుంది. మనిషి గాలిలో ఎగరాలని దేవుడు అనుకుని వుంటే మనిషికి రెక్కలు ఇచ్చేవాడు అని ఆస్తికులు అంటే, రెక్కలు మనమే తగిలించుకుంటే ఎగరలేమా అని సాహసికులు అనుకున్నారు. అనుకోవడమే కాదు, అందుకు ప్రయత్నాలు కూడా మొదలెట్టారు. కొంతమంది నిజంగా రెక్కలు కట్టుకుని దూకితే, ఇంకొందరు రెక్కల్లాంటి వస్త్రాలు, తేలికపాటి చెక్కలు రెక్కలుగా పట్టుకుని, కట్టుకునీ ఎత్తుల నుండి దూకారు. అయితే ఆ ఆవేశమ్ తరువాత ఆయాసం గానీ ఫలితం ప్రతికూలంగా, కొండొకచో ప్రమాదకరంగా వుండేది.

మనసెగిరే...

క్రీస్తు పూర్వం సుమారు నాలుగు వందల సంవత్సరంలో చైనాలో గాలి పటాలు కనిపెట్టారు.

రంగురంగుల గాలిపటాలు వినువీధిలో ఎగురుతుంటే, వాటిని చూసి మనిషికి కూడా ఎగరాలనే కోరిక మరింత బలపడింది. తమ కోరికలని ఎగిరే గుర్రాల లాగా, ఎగిరే తివాచీల రూపంలో ఊహించుకుని సంతృప్తి పడేవారు.

ఇటలీలో జన్మించిన లియోనార్డో ద వించీ అనే మేధావి కూడా గాలి యానం గురించి ఆలోచన చేసాడు. అసలు పక్షులు ఎలా ఎగరగలుగుతున్నాయి అనే ప్రశ్నకు సమాధానంగా అనేక లెక్కలు, నమూనాలు రూపొందించాడు. గాలిలో ఎగరడానికి వాస్తవికంగా ఆలోచన చేసిన మొదటి వ్యక్తి.. పారాచూట్‌లు, హెలికాప్టర్‌లు వంటి అనేక ఆలోచనలని వందలాది బొమ్మలతో రూపొందించాడు. అతను 1485లో రెక్కలు కలిగి మానవుడిచే నడిచే ఒక సాధనాన్ని ఊహించి గీసాడు. అయితే నిర్మాణానికి నోచుకోలేదు, కాబట్టి అది నిజంగా ఎగిరేదో లేదో తెలియదు. కానీ ఇప్పటి హెలికాప్టర్ రూపకల్పనకు నాంది మాత్రం లియోనార్డో ఆలోచనల నుండి రూపుదిద్దుకున్న బొమ్మలే.

పక్షులు, గబ్బిలాలను చూసి, వాటి నుండి ప్రేరణ పొంది అనేకానేక ఎగిరే సాధనాల కల్పనలు అప్పుడు మొదలై, తరువాతి నాలుగు శతాబ్దాల వరకూ కొనసాగాయి. రెక్కల సంగతి అటుంచితే, 1783లో జోసెఫ్, జాక్విస్ మోంట్‌గాల్ఫియర్ సోదరులు ఒక భారీ బుడగలో వేడి గాలి నింపితే అది గాలిలో ఎగురుతుందని తెలుసుకుని, తొలి హాట్ ఎయిర్ బెలూన్‌ని కనుగొన్నారు. ఒక భారీ పట్టు సంచిలోకి వేడి పొగను నింపి, ఆ సంచి కింద ఒక బుట్టని అమర్చి, వదిలారు. ఆ గాలి బుడగ గాలి కంటే తేలికగా మారి గాలిలోకి ఎగిరింది. అందులో ప్రయాణించిన మొట్టమొదటి ప్రయాణికులు.. ఒక గొర్రె, కోడి పుంజు, ఒక బాతు. ఆ బుడగ నేలకి ఆరు వేల అడుగుల ఎత్తులో ఎగురుతూ ఒక మైలు దూరం ప్రయాణించింది. ఆ విజయంతో మోంట్‌గాల్ఫియర్ సోదరుల గాలి బుడగలో ఇద్దరు మనుషులు నవంబర్ 21, 1783న తొలిసారి గాలిలో ప్రయాణించారు. గాలిని జయించినంత ఆనందం మనిషి సొంతమైంది. ఇక అప్పటి నుండి గాలి బుడగలు కాక ఏకంగా గాలి పడవలను ఊహించడం మొదలయింది. పెద్ద గాలి సంచికి రథానికి గుర్రాల మాదిరి పక్షులను కట్టి ఎగిరించడం నుండి పడవ మాదిరి తెడ్లు అమర్చడం వంటి వింత ఆలోచనలు వెల్లువెత్తాయి. క్రమంగా అసలు ఒక గాలి పడవను నడపాలంటే శక్తివంతమైన యంత్రం ఒకటి అవసరమనే నిర్ణయానికి వచ్చారు.

ఉండని పదమూడు

కొన్ని విమానాలు సీట్లలో పదమూడవ వరస లేకుండా చేస్తారు. కొంత మంది మూఢ నమ్మకాన్ని దృష్టిలో ఉంచుకుని ఆ విధంగా చేస్తారు. లుఫ్తాన్స విమానాలలో పదిహేడవ వరస వుండదు. అలాస్కా ఎయిర్ లైన్స్ లో మాత్రం పదమూడవ వరస వుంటుంది.

జెప్పెలిన్‌ల శకం

ఇరవయ్యో శతాబ్దపు మొదటి సంవత్సరం జూలై మాసంలో కౌంట్ ఫెర్డినాండ్ జెప్పెలిన్ రూపొందించిన నాలుగు వందల ఇరవై అడుగుల పొడవున్న గాలి పడవ గ్రాఫ్ జెప్పెలిన్‌ను గాలిలో ఎగిరించాడు. దాంతో ఇక జెప్పెలిన్‌ల వెల్లువ మొదలైంది. జర్మన్ ప్రభుత్వం కూడా చందాలు పోగు చేసి మరీ జెప్పెలిన్‌ల నిర్మాణాన్ని చేపట్టింది.

అయితే అదే సమయంలో ఇతరులు కూడా చిన్న మార్పులతో అనేక గాలి పడవలను తయారు చేశారు. వాటిలో చాలా వరకూ ప్రమాదాలకు గురై ధ్వంసమయ్యాయి. 1917లో కౌంట్ జెప్పెలిన్ చనిపోయాడు. అతని తరువాత హ్యూగో ఎకెనర్ జెప్పెలిన్‌ల తయారీ కొనసాగించాడు. 1900-1926 మధ్య మొత్తం నూట పదహారు జెప్పెలిన్‌లు



విమాన జీవిత కాలం

ఇంత ఖర్చు పెట్టి కొన్న విమానం జీవితకాలం కన్నా ఎక్కువ ఉంటుందని అనుకోవద్దు. సాధారణంగా విమానాల జీవితకాలం వాటి మీద ఉన్న ఒత్తిడి మీద ఆధార పడి వుంటుంది. లోహానికి చిన్న దెబ్బ వున్నా అది పెను ప్రమాదానికి దారి తీయవచ్చు. సరాసరి ఒక విమానం ఇరవై ఏళ్ళు సర్వీసులో వుంటుంది.

తయారయ్యాయి. శాంతియుత అభివృద్ధికి సూచనగా తన విహంగాలు వుండాలనుకున్న జెప్పెలిన్ కోరిక నెరవేరే సమయంలోనే... 800 అడుగుల గాలి పడవ హిండెన్బర్గ్ అకస్మాత్తుగా అగ్ని ప్రమాదానికి గురై నేల కూలి, తనతో పాటు ముప్పై ముగ్గురిని పొట్టన పెట్టుకుంది. అందుకు కారణం హిట్లర్ ప్రభుత్వమే. మామూలుగా గాలి పడవలలో హీలియం వాయువు నింపాలి. కానీ ఆర్థిక సంక్షోభం వల్ల అందులో హైడ్రోజెన్ నింపారు.

అటు అమెరికాలో కూడా శేనందోవా, ఆక్రోన్ అనే రెండు గాలి పడవలు ప్రమాదానికి గురయ్యాయి. బ్రిటన్ పడవ ఆర్-101 ఇండియాకి వచ్చే మార్గంలో ఫ్రాన్స్‌లో కూలి నలభై ఎనిమిది మందిని బలిగొంది. ఈ సందర్భాల్లో కూడా హీలియం బదులు హైడ్రోజెన్‌నే వాడటం గమనించతగింది. ఈ దారుణ ప్రమాదాలు గాలి పడవల శకాన్ని ముగించాయి.

మనిషికి రెక్కలు

ఆ తరువాత గ్లైడర్‌లు వచ్చాయి. వీటికి కదిలే రెక్కలు ఉండేవి కాదు. సర్ జార్జ్ కేలే అనే ఇంగ్లిష్ శాస్త్రవేత్త 1804లో మొట్ట మొదటి గ్లైడర్ రూపొందించాడు. క్రమ క్రమంగా వాటికి ఆవిరి యంత్రాలను అమర్చి నడిపే ప్రయత్నాలు జరిగాయి. ఒట్టో లిలిఎంతాల్ అనే అతను గ్లైడర్‌లపై వేలాది సార్లు గాలిలో చక్కర్లు కొట్టాడు. కానీ 1896 ఆగస్ట్‌లో ప్రమాదానికి గురై చనిపోయాడు. 'మనం త్యాగాలు చేయాలి' అనేవి అతని చివరి పలుకులు. ఆవిరి యంత్రంతో నడిచిన మొదటి గాలి వాహనం హెన్రీ గిఫార్డ్ రూపొందించినది. అతను సెప్టెంబర్ 24, 1852న గంటకు పది కిలోమీటర్ల వేగంతో దాదాపు ముప్పై కిలోమీటర్లు ఎగిరాడు.

విమానాల కాలం

ఒట్టో మరణం ఇతరులకి మరింత పట్టుదల పెంచింది. ఆ ఇతరులలో రైట్ సోదరులు కూడా వున్నారు. వాళ్ళు ఒట్టో లాగా మూర్ఖంగా కాకుండా చాలా జాగ్రత్తగా అధ్యయనం చేసి, కొన్నేళ్ళ పాటు శ్రమించి, అనేక చిన్న చిన్న నమూనాలను పరీక్షించి, తమకు తామే ఒక చిన్న పెట్రోల్ ఇంజన్‌ను తయారు చేసి, ఒక ప్రొపెల్లర్‌ను చేసి, నలభై అడుగుల రెక్కలతో ఒక గ్లైడర్ ని తయారు చేసారు. రైట్ సోదరులు 1903 లో కిట్టీ హాక్ బీచ్‌లో తమ గ్లైడర్ ని పరీక్షకు నిలిపారు. మొదటి ప్రయత్నం ఫలించలేదు. మళ్ళీ చిన్న చిన్న మరమ్మతులు చేసి, డిసెంబర్ పదిహేడున మళ్ళీ బీచ్‌కి వెళ్ళారు. ఆర్విల్ రైట్ గ్లైడర్ ఎక్కాడు. బోర్లా పడుకుని, కంట్రోళ్ళను పట్టుకున్నాడు. ఇంజన్ స్టార్ట్ చేసి, కాసేపయ్యాక చేతిలో వున్న తాడు వదిలాడు. నలభై అడుగుల మేర చక్రాల పై పరిగెత్తి, గ్లైడర్ గాలిలో కి లేచింది. విల్బర్ రైట్ దాని వెనకే పరిగెత్తాడు. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని చూడటానికి నలుగురు పెద్దలు, ఒక పిల్లాడు అక్కడ వున్నారు. రైట్ సోదరుల గ్లైడర్ నూట ఇరవై అడుగుల వరకూ, పన్నెండు సెకన్లు గాలిలో ఎగిరింది. చరిత్రలో మొట్ట మొదటి ఇంజన్ సహిత విమానం మానవుని తీసుకుని గాలిలో ఎగరడం లిఖితమైంది. తరువాత విల్బర్ ఎక్కి ఒక నిమిషం పాటు ఎగిరాడు. 1908 లో రైట్ సోదరులు తమ ఆవిష్కరణను తీసుకుని అమెరికా, ఫ్రాన్స్ వెళ్ళారు. వారికి, వారి ఆవిష్కరణకి అనూహ్యమైన స్పందన లభించింది. రైట్ సోదరులు హీరోలై పోయారు. ఇక త్వర త్వరగా విమానాలు దాదాపు ప్రతి దేశం లోనూ ఎగరడం ప్రారంభమయ్యింది. ఇక ఆ తరువాత ఎగరడం ఆగలేదు. ఆవిష్కర్తలు కొత్త కొత్త నమూనాల తో కొత్త కొత్త, మెరుగైన విమానాలను తయారు చేస్తూనే వున్నారు.

ఎయిర్ పోర్ట్ లేని దేశాలు

ఈ రోజుల్లో విమానయానం లేని దేశాలంటూ ఉన్నాయా అని ఆశ్చర్య పోతున్నారా? ప్రపంచం లో ఆరు దేశాలు అసలు విమానాశ్రయం లేకుండా వున్నాయి. వాటిలో అయిదు యూరప్ లోనే వున్నాయి. మిగతా నూట తొంభై రెండు దేశాలలో కనీసం ఒక వాణిజ్య విమానాశ్రయం అయినా వుంది.

అయితే ఈ ఆరు దేశాలలో హెలీపోర్ట్ లు వున్నాయి, విమానాల బదులు హెలికాప్టర్ లు దిగడానికి. అన్డోరా, లీకేన్‌స్టీన్, మొనాకో, పాలెస్టీన్, సాన్ మారినో, ది వాటికన్ దేశాలు విమానాశ్రయాలు లేని దేశాలు.

మేఘాల్ని దాటి

ఇప్పుడు విమానాలు అనేక ఆకారాలూ, పరిమాణాలూ, ఉపయోగాలూ, వినియోగాలతో తయారౌతున్నాయి. రైట్ సోదరుల గ్లైడర్ 120 అడుగుల దూరం ఎగిరింది. ఇప్పటి బోయింగ్ 787 ఎకాఎకిన 10,000 మైళ్ళు ఎగరగలదు. బోయింగ్ 747 రెక్కల పొడవు 195 అడుగులు రైట్ సోదరుల విమానం ఎగిరిన దూరం కంటే ఎక్కువ!

ఇప్పుడు గ్లైడర్‌లు, పాసెంజర్ ప్లేన్‌లు, హెలికాప్టర్లు, జెట్ విమానాలూ, సరకు రవాణా విమానాలూ, మిలిటరీ బాంబర్‌లూ, స్పేస్ షటిల్‌లూ వున్నాయి. యుద్ధ విమానాలు, కార్గో విమానాలూ కాకుండా పాసెంజర్ విమానాలు మనుషుల ప్రయాణానికి వాడతారు. బోయింగ్ 747-400 విమానం లో విమాన సిబ్బంది కాకుండా 524 మంది ప్రయాణించవచ్చు. అదే ఎయిర్ బస్ లో అయితే ఏకంగా 840 మంది ఎగరవచ్చు. మే 24, 1991లో ఇథియోపియా నుండి యూదులను తీసుకు వచ్చే క్రమంలో జరిగిన ఆపరేషన్ సాలొమన్ లో బోయింగ్ 747 లో మొత్తం 1,088 మంది ప్రయాణించారు. ఇప్పటివరకూ ఇదే రికార్డ్.

జెట్ విమానాలు అతి వేగంగా ఎగురుతాయి. సాధారణంగా ఇవి సైన్యం లో వాడతారు. ఇవి గంటకు వెయ్యి నుండి పదహారు వందల మైళ్ళ వేగం తో దూసుకు పోతాయి. ప్రయానికులను తీసుకు వెళ్ళే ఎయిర్ బస్ 380, గంటకు 1087 కిలోమీటర్లు వేగంతో వెళ్తుంది. తుపోలేవ్ అనే విమానం గంటకు 2430 కిలోమీటర్లు వేగాన్ని అందుకోగలదు. అయితే ఇది ప్రమాదకర మైనదిగా ఎంచి కేవలం 55 ప్రయాణాల తరువాత ఆపేశారు.

%ుబ%-160 అనే విమానం గంటకు

2,000 కిలోమీటర్లు ప్రయాణించ గలదు.

సాధారణంగా బోయింగ్ విమానాలు గంటకు 249 - 286 కిలోమీటర్ల వేగంతో ఎగురుతాయి. వాటి గరిష్ట వేగం గంటకు 871కిలోమీటర్లు.

ఇక స్పేస్ షటిల్ అయితే గాలి దాటి గాలి లేని అంతరిక్షం లో కూడా ఎగురుతాయి. సాధారణ విమానాలు అంతరిక్షంలో కి వెళ్ల లేవు. అందుకు కారణం భూమి ఆకర్షణ శక్తి. అంతరిక్షంలోకి వెళ్ళాలి అనుకుంటే సెకను కు పదకొండు కిలోమీటర్ల (గంటకు 40,000 కిలోమీటర్లు) వేగం తో ప్రయాణించాలి. మామూలు జెట్ లు కూడా అంత వేగంతో వెళ్ళలేవు. అంతరిక్షానికీ, భూమికీ అతి తక్కువ దూరం వంద కిలో మీటర్లు. ఆ దూరాన్ని నేరుగా, నిలువుగా ఎగరడానికే 520,000 గాలన్ల రాకెట్ ఇంధనం అవసరం అవుతుంది. ఇక మామూలుగా ఏటవాలుగా కానీ అడ్డంగా గానీ ఎగరాలంటే ఇంకెంత ఇంధనం అవసరమో ఊహించ వచ్చు. అయినా సరే, అటువంటి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రపంచం లోనే అతి పెద్ద విమానం, స్ట్రాటోలాంచర్ ని అమెరికాలో తయారుచేస్తున్నారు. 385 అడుగుల పొడవు రెక్కలు, ఆరు ఇంజన్ల తో ఉండే ఈ భారీ విమానం ఉపగ్రహాలనీ, ఇతర అంతరిక్ష వాహనాలనీ కక్ష్యలో ప్రవేశపెట్టడానికి రూపొందిస్తున్నారు. ఇది గాలిలో 30,000 అడుగుల ఎత్తుకు యెగిరి, అక్కడినుండి

ఉపగ్రహాలను కక్ష్యలోనికి వదులుతుంది. దీనికంటే ముందు రష్యా లో తయారైన ఆంటొనోవ్ (ప్రస్తుతం అత్యంత పెద్ద విమానం. ఇది వెనక్కి కూడా ఎగరగలదు!) స్పేస్ షటిల్‌ని తీసుకెళ్ళడానికి తయారు చేసారు.

అత్యధిక ఎయిర్ పోర్ట్ గల దేశాలు

అమెరికా లో 15,079 విమానాశ్రయాలు వున్నాయి. వాటి నుండి ఏటా దాదాపు 900 లక్షల ప్రయాణికులు ప్రయాణాలు సాగిస్తున్నారు. రెండవ స్థానం లో బ్రెజిల్ 4,093 విమానాశ్రయాలతో వుంది.

మన దేశం లో 449 విమానాశ్రయాలు వున్నాయి.

మన విమానాలు

మన దేశంలో ఇరవై మూడు విమాన యాన కంపెనీలు వున్నాయి. వాటిలో అతి పాతది 1932 లో మొదలైన ఎయిర్ ఇండియా. ఆ తరువాత 1993 లో తాజ్ ఎయిర్ అనీ, జెట్ ఎయిర్ వేస్ అనీ వచ్చాయి. ఈ ఏడాది వచ్చింది గుర్గావ్ నుండి జూమ్ ఎయిర్ అనేది. ప్రారంభించినా ప్రస్తుతం మూత పడ్డ కంపెనీలు కింగ్ ఫిషర్, మోడీ లుఫ్ట్, పుష్పక్, వాయుదూత్ వంటివి నలభై వున్నాయి.

ఎయిర్ ఇండియా మన అంతర్జాతీయ విమానయాన సంస్థ. దేశం ప్రయాణికుల సంఖ్య ప్రకారం దేశం లో మూడవ స్థానంలో వుంది (మొదటిది ఇండిగో, రెండవది జెట్ ఎయిర్ వేస్). ఈ సంస్థ ని జే ఆర్ డి టాటా స్థాపించారు. అప్పట్లో దీనిని టాటా ఎయిర్ లైన్స్ అనేవారు. జే ఆర్ డి టాటా నే దేశంలో మొదటి విమానం కరాచీ నుండి బాంబే వరకూ నడిపారు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఈ సంస్థ ప్రభుత్వ రంగ సంస్థ గా, ఎయిర్ ఇండియా గా రూపాంతరం చెందింది. దీనికి మొదటి బోయింగ్ విమానం (గౌరీ శంకర్) 21 ఫిబ్రవరీ 1960 వచ్చింది. ఆసియాలో మొట్ట మొదటి జెట్ విమానం కలిగిన సంస్థ ఎయిర్ ఇండియానే. ఎయిర్ ఇండియాకి 109 విమానాలు వున్నాయి. ఇండిగోకి 128 విమానాలు వున్నాయి.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ (ఇప్పుడు కేవలం ఇండియన్ అనే పేరు) స్థానిక సంస్థ. ఇది మన దేశంలోనే ప్రయాణాలు సాగిస్తుంది. దీనికి 72 విమానాలు వున్నాయి.

అతిపెద్ద విమానాశ్రయం లండన్ లోని హీత్రో విమానాశ్రయం. హాంగ్ కాంగ్ లోని చెప్ లాక్ కోక్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రపంచంలో అత్యంత సరుకు రవాణా రద్దీ కలిగినది. అతి ఎత్తైన ప్రదేశంలో నిర్మించిన విమానాశ్రయం ఎల్ ఆల్టో. ఇది బొలివియాలో వుంది. సముద్ర మట్టానికి 4,061 మీటర్ల ఎత్తున ఇది ఉంది. కానీ కజకస్తాన్ లోని అత్ర్యావు విమానాశ్రయం మాత్రం సముద్ర మట్టానికి 22 మీటర్ల కింద వుంది.

సురక్షిత యానం

ఒక్కరిద్దరు కూర్చునే చిన్న విమానాల నుండి వందలాది మంది కి వీలున్న వాటివరకూ అనేక రకాల లోహ విహంగాలు నిత్యం ఈ భూగోళాన్ని చుదుతున్నాయి. వేల మైళ్ళ దూరాలని, ఖండాంతరాల పర్యంతం కొన్ని గంటల లో చుట్టబెడుతున్నాయి. దూరాలని చెరిపి వేస్తున్నాయి. ఆకాశం లో సౌకర్యాలని, సుఖాలని అందిస్తున్నాయి. విశేషమేమిటంటే, అన్ని రకాల ప్రయాణ మాధ్యమాల కన్నా విమానయానం అతి సురక్షితమైనది గా నిరూపించబడింది. మిగతా ప్రయాణాల కంటే విమాన ప్రమాదాలు చాలా అరుదు.

ఇప్పుడు విమాన యాన ఖరీదు కూడా కాస్త భూ మార్గం పట్టి చాలా మందికి అందుబాటులోకి వచ్చింది. దాంతో ఈ ఒకప్పటి ధనికుల ప్రయాణమార్గం లో ఎక్కువ మంది, సామాన్యులు కూడా పయనించే వీలు కలిగింది. రాబోయే రోజులలో ఈ వెసులుబాటు మరింత చేరువై, మరింత మంది వాయు ప్రయాణం చేసే వీలు కలిగే అవకాశాలు ఎక్కువగా వున్నాయి.

కేవలం మహా సంద్రాలను దాటించి, ఖండాలను జోడించే పనే కాక భవిష్యత్తు లో విమానాలు అంతరిక్షాన్ని కూడా అంది పుచ్చుకునే వీలునీ, గ్రహాలను తాకి వచ్చే వీలునీ కలిగించనున్నాయి. నిరాకార వాయు మాధ్యమాన్ని, పంచ భూతాల లో ఒక దానిపై మానవుడు ఎగురుతూ ఒక రకంగా గెలుచుకున్నట్టే. అది మానవ కాంక్ష కు, కలకు, ఆశకు, మేధకు కలికి తురాయే.

✦

వ్యక్తిగత విమానాలు

- విమానాల లో ప్రయాణించడమే కాస్త ఖరీదైన వ్యవహారం అనుకుంటే, కొంత మంది ఏకంగా విమానాలనే కొనేసుకుని నడుపుకుంటున్నారు. మన దేశం లోనే పదేళ్ళ క్రితమే దాదాపు నలభై వ్యక్తిగత విమానాలు ఉండేవి. ఈ రోజు, 515 వ్యక్తిగత విమానాలు వున్నాయి.
- రిలయన్స్ అధినేత ముకేష్ అంబానీ కి 7.3 కోట్ల రూపాయల విలువైన బోయింగ్ బిజినెస్ జెట్ వుంది. ఆయన తన భార్య నీతా కి ఎయిర్ బస్ కార్పోరేట్ జెట్ ని ఆమె నలభై నాలుగవ జన్మదిన బహుమతి గా ఇచ్చాడు.
- ముకేష్ సోదరుడు అనిల్ కి బొంబ్బార్డియర్ గ్లోబల్ ఎక్స్‌ప్రెస్ విమానం తో పాటు మరో రెండు ఫాల్కన్ విమానాలు కూడా వున్నాయి.
- ఇక కింగ్‌ఫిషర్ అధినేత విజయ్ మాల్యా కి ఎయిర్ బస్సు తో పాటు మరో మూడు విమానాలు వున్నాయి.
- స్టీల్ రారాజు లక్ష్మి మిట్టల్ కి గల్ఫ్‌స్ట్రీం విమానం వుంది.
- రియల్ ఎస్టేట్ దిగ్గజం డి ఎల్ ఎఫ్ సంస్థ అధినేత కే పి సింగ్ కి కూడా గల్ఫ్‌స్ట్రీమ్ విమానం వుంది.
- రతన్ టాటా కి ఫాల్కన్ విమానం వుంది. ఆయన తన విమానాన్ని తనే నడుపుకుంటాడు.
- అలాగే రేమండ్స్ అధినేత గౌతమ్ సింఘానియాకి కూడా ఒక వ్యక్తిగత విమానం వుంది.

అత్యధిక, అతి తక్కువ విమానాలు గల కంపెనీలు

- డెల్టా ఎయిర్ లైన్స్ అమెరికా లో నుండి నడిచే అతి పురాతనమైన విమాన కంపెనీ. ఒక్క అంటార్కికా కి తప్ప ప్రతి దేశానికీ డెల్టా విమానాలను నడుపుతుంది. ప్రతి రోజూ అయిదు వేల కంటే ఎక్కువ ఫ్లైట్ లు నడుపుతుంది. డెల్టా లో 1,280 విమానాలు వున్నాయి.
- యునైటెడ్ ఎయిర్ లైన్స్ షికాగో లో నుండి నడిచే సంస్థ. దీనికి 1,264 విమానాలు వున్నాయి.
- అమెరికన్ ఎయిర్ లైన్స్ కూడా అమెరికా లోదే. దీనికి 873 విమానాలు వున్నాయి. సోలమన్ ఎయిర్ లైన్స్ కి కేవలం అయిదు విమానాలే వున్నాయి.

తోట కోసం వ్యాసం

సుమారు 3 కోట్ల విలువైన తోటను ఒక్క మంచి వ్యాసంతో దక్కించుకోవచ్చని మీకు తెలుసా. కేవలం 200 పదాల్లో తన తోట గురించి రాసేస్తే అది తనకు నచ్చితే రాసిచ్చేస్తానంటోంది యజమాని నోర్మా బర్న్స్. ఉత్తర కరోలినాలోని బెన్నెట్‌లో ఈ సేంద్రీయ క్షేత్రం వుంది. పద్దెనిమిదేళ్లుగా నోర్మా స్వయంగా సంరక్షిస్తోన్న ఆ తోటతో పీకల్లోతు ప్రేమలో పడిపోయింది. వయసు పైబడటంతో తన తర్వాత ఆ తోటను జాగ్రత్తగా చూసుకునేవాళ్లెవరని బాధ కలిగింది. ఎవరికైనా అమ్మేస్తే తోటను ఏంచేస్తారోననే సందేహమూ కలిగింది. అందుకే సరైనవారిని ఎంచుకుని తోటను పాడుచేయకూడదని మాట తీసుకుని ఉచితంగా ఇచ్చేస్తే పోలా అని ఆలోచన తట్టింది. కరెక్ట్ జంటను ఎంచుకోడానికే వ్యాస పోటీ. అయితే వ్యాసం రాసేవారు దాదాపు 20 వేల రూపాయలు ప్రవేశ రుసుము కట్టాలి. నోర్మా ఆ స్థలం కొనేనాటికి అది బాగా పాడై ఉంది. పైకప్పు లేని పశువుల దొడ్డి, పిచ్చిపిచ్చిగా పెరిగిన మొక్కలు, గుర్రపు డెక్కతో నిండిపోయిన జలాశయం ఇలా పాడుబడి ఉండేది. నోర్మా దంపతులు ఎంతో శ్రమించి దాన్ని ఓ తీరుకు తెచ్చారు. 2005లో నోర్మా భర్త చనిపోయాడు. అప్పటి నుంచి ఆమే తోట బాధ్యతలు చూసుకుంటోంది. ఇక తన వల్ల కావడంలేదని ఎవరో ఒకరి చేతుల్లో పెట్టాలని డిసైడైంది. సేంద్రీయ సాగులో అనుభవం, పట్టు ఉన్న దంపతులే పోటీలో పాల్గొనాలి. ఉత్తమంగా నిలిచిన 20 వ్యాసాల్లోంచి సరైన జంటని ఓ అటార్నీ, వ్యవసాయ నిపుణుడు, పరిరక్షణవేత్త ఎంపిక చేస్తారు. బానే ఉంది బామ్మా ఐడియా.

బస్సు-ఇల్లు

ఇంటి అద్దె పేలిపోతోంది. ఆఫీస్ నుంచి ఇంటికొచ్చే సరికి 2-3 గంటలవుతోంది. ముగ్గురు పిల్లలు పెద్దోళ్లవడంతో ఇల్లు ఇరుకైపోయింది. వాషింగ్టన్‌కు చెందిన బ్రియాన్ సల్లీవాన్ ఇంటి కష్టాలివి. దీనికో చక్కటి ఉపాయం చేశారు బ్రియాన్ అతడి భార్య స్టార్లా. ఓ పాత స్కూల్ బస్సులోకి సంసారాన్ని సర్దేశారు. దాన్నే సౌకర్యవంతమైన ఇంటిలా మార్చేసుకున్నారు. బెడ్ రూమ్‌లు, వంట గది, స్నానాల గది ఇతరత్రా అన్ని అమర్చేశారు. ఇదంతా యూట్యూబ్ వీడియోలు చూస్తూ చిన్న స్థలంలోనే ఖుషీగా ఉండేలా డిజైన్ చేసుకున్నారు. సుమారు రెండు లక్షల పెట్టి కొన్న స్కూల్ బస్సుకు మరో 20 లక్షల వరకు ఖర్చు చేసి పక్కా ఇంటిలా తయారు చేసుకున్నారు. వాషింగ్టన్‌లో ఆ ధరకు సొంతింటి కల నిజమవ్వడం అంటే గొప్పే. అన్నీ బాగున్నాయి కానీ ఇబ్బందుల్లేవా అంటే కరెంట్ కష్టాలు, ఇంధన సమస్యలు, చలికి నీరు గడ్డకట్టుకుపోవడం వంటివి ఉంటాయి కానీ ఇల్లన్నాక సమస్యల్లేకుండా ఎలా ఉంటుంది అంటారు. తమ పిల్లలు సొంతగా జీవితాలు మొదలెట్టేంత వరకు అందులోనే ఉంటారని ఫిక్సయిపోయారు. సినిమాలకు, షికార్లకు ఇల్లేసుకుని వెళ్లిపోతున్న వీళ్లను చూసి చాలామంది ఆశ్చర్యపోతున్నారట.



లాటరీ కష్టాలు

దాదాపు పది కోట్ల రూపాయల లాటరీ తగిలితే ఇంకేమన్నా ఉందా. అదీ 17 ఏళ్లకే. జీవితం తలకిందులవుతుందంటోంది జేన్ పార్క్. ఆమెవరా? ఆ లాటరీ తగిలిందామెకే. మరేంటి అంత నెగటివ్‌గా మాట్లాడుతోందంటే.. మాటలే కాదు చేతల్లోను ఓ పని పెట్టుకుంది.. యూరప్‌లో 18 ఏళ్ల లోపువారికి లాటరీ నిషేధించాలని. లాటరీ కొట్టే నాటికి ఆమె సంపాదన రోజుకు వందల్లోనే ఉండేది. ఇప్పుడు రెండు ఆస్తులు, ఓ రేంజ్ రోవర్, డిజైనర్ దుస్తులు. ఇవన్నీ ఆమెకేం సంతోషం తెచ్చిపెట్టడం లేదు. బాండ్లు, లెక్కలు అప్పుడు బుర్రకెక్కలేదు. ఒకప్పటి మిత్రులతో డబ్బు దూరం పెంచింది. ఎవరినైనా, ఎవరైనా ప్రేమించినా ఆ కథంతా డబ్బు చుట్టుతానే తిరిగేది. చాలామందికి చాలా ఖరీదైన బహుమతులిచ్చినా బంధం బ్రేక్ అయ్యేది. అందం మీద పిచ్చెక్కువై ప్లాస్టిక్ సర్జరీలకు బోలెడు డబ్బు తగలేసింది. ఇదంతా పరిపక్వత లేని మనసు, వయసు వల్లేనని నాలుగేళ్లకు గానీ తెలిసొచ్చింది. అందుకే ఇప్పుడున్న లాటరీ డ్రాకు కనీస వయసు 16 ఏళ్ల నుంచి 18కి అర్హత పెంచాలని కోరుతోంది. నిప్పు లేని చుట్ట దొరికిందని ఒకడేడుస్తే.. తాళం లేని ఇళ్లు దక్కిందని ఒకడేడ్చినట్టుంది. ఉన్నపాటున ఏదొచ్చినా కష్టమేనంటే ఎలా?

ఒక చిన్న ప్రయత్నంతో సమాజాన్ని మార్చలేకపోవచ్చు. కానీ, కొంతమందినైనా మార్చవచ్చు. అలాంటి ఓ చిరు ప్రయత్నమే చేసింది రూపేష్ పాటిల్ రంగ్రావ్ కుటుంబం. భార్యాభర్తలిద్దరూ అధ్యాపకులు. వారికొచ్చే వేతనంతోనే సామాజిక సేవ మొదలెట్టారు. కొంతమంది పిల్లల ఆకలిని తీరుస్తున్నారు. మరికొందరు మాతృమూర్తులకు వృద్ధాప్యంలో తోడుగా నిలుస్తున్నారు. తమ స్కూల్ ఎదుట వదిలివెళ్లిన పసికందును కూతురిగా ఒడి చేర్చుకుని చాలామందికి అమ్మానాన్నలుగా మారిపోయిన రూపేష్ దంపతులది ఓ నిండు కుటుంబం.

సేవ



ఓ నిండు కుటుంబం

రూపేష్ పాటిల్ రంగ్రావ్ ముంబయికి చెందినవారు. ముంబయి మలాడ్‌లోని ఓ ప్రైమరీ స్కూల్లో అధ్యాపకులు. స్కూలుకు దగ్గరలోని ఓ ప్రాంతంలో అనాథాశ్రమం, వృద్ధాశ్రమాన్ని నడుపుతున్నారు. రూపేష్ అధ్యాపకునిగా ఉన్నప్పుడు విధుల్లో భాగంగా స్కూల్ బయటి పిల్లలపై సర్వే చేసే అవకాశం వచ్చింది. ఉండేందుకు ఇళ్లు, తినడానికి తిండి లేని పిల్లలు చాలామంది ఉన్నారనే విషయాన్ని ఆ సర్వే ద్వారా తెలుసుకున్నారు. అలాంటి దుర్భర పరిస్థితుల్లో ఆ పిల్లలు స్కూల్‌కి ఎలా వస్తారు. ఆ పిల్లల కోసం ఏదైనా చేయాలనే తపన ఆ క్షణానే ఆయన మనసులో నాటుకుపోయేలా చేసింది. ఆ సమయంలో ఆయన మనస్సులో ఉన్నది ఒక్కటే 'నన్ను ఒక్క అబ్బాయి మాత్రమే నాన్న అని పిలవకూడదు. వందల మంది పిల్లలు నన్ను నాన్న అని పిలవాలి' అని. రూపేష్, అతని భార్య ఇద్దరూ ప్రభుత్వ అధ్యాపకులే. వీరికి ఒక కుమారుడు.

ఆ ఒక్క ఘటన

ఆయన ప్రభుత్వ సామాజిక ఉద్దేశాలకు అనుగుణంగా 2009లో 'శ్రీ పరాష్ జ్ఞాన్ శిక్షక్ ప్రసారక్' అనే బోర్డును స్థాపించారు. ఓ ప్రయివేటు పాఠశాలను ప్రారంభించారు. గతేడాది ఆగస్టులో జరిగిన ఓ ఘటనతో రూపేష్ ప్రచారం ప్రారంభమయ్యింది. అతని స్కూల్ బయట మూడు నెలల పసికందును ఎవరో వదిలేసి వెళ్లిపోయారు. అది గమనించిన స్థానికులు అక్కడ గుమిగూడారు. ఆ స్థితిలో పసికందును చూసిన రూపేష్ మనసు చలించిపోయింది. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ పాపను ఇంటికి తీసుకొచ్చారు. పాపను చూసుకునేందుకు ఓ మహిళను కేటాయించారు. ఆ పాపకు క్రాంతి అని పేరు పెట్టారు. అలా 'క్రాంతి' అతని భవిష్యత్తు కార్యాచరణకు మార్గం చూపింది. ఆ పాపను కూతురుగా చూసుకుంటున్నారు. సమాజానికి ఒక ఉదాహరణగా ఆమెను తయారుచెయ్యాలనే ఉద్దేశంతోనే పాపకు క్రాంతి అనే పేరు పెట్టారు. అలా క్రాంతితో మొదలైన ఆ సంస్థ ఇప్పుడు పది సంవత్సరాల వయసుగల పిల్లలు తొమ్మిది మంది ఉన్నారు. వారిలో అధికశాతం గిరిజన పిల్లలే ఉన్నారు. ఆ తొమ్మిది మంది పిల్లల్లో ఒక్కొక్కరిదీ ఒక్కో దీనగాథ. కొందరేమో అమ్మనాన్నా లేని అనాథలు. మరికొందరు తినడానికి తిండి, చదివించేందుకు ఆర్థిక స్థోమత లేని పరిస్థితుల్లోనుంచి వచ్చిన వారున్నారు. అలా అనేక సామాజిక సమస్యలతో ఉన్న పిల్లలు ఇక్కడ ఉన్నారు. కూడు, గూడు కల్పించి చదివించడమే కాదు ఆటలు, కంప్యూటర్ శిక్షణ కూడా ఉంటుంది. ఆ పిల్లలకు ఎలాంటి లోటుపాట్లూ లేకుండా ఉండేందుకు రూపేష్ ప్రత్యక్షంగా అక్కడే వుండి, అన్నీ చూసుకుంటారు. రూపేష్‌కు ఒక వృద్ధ మహిళ గురించి తెలిసింది. కనీసం వేసుకునేందుకు ఆమె దగ్గర మంచి బట్టలు కూడా లేవు. చెత్తతో నిండిన గదిలో ఉండేది. రూపేష్ ఆమెను కలిసినప్పుడు వృద్ధాశ్రమంలో చేరేందుకు ఏమాత్రం సుముఖత వ్యక్తం చేయలేదు. గతంలో ఆమె సివిల్ ఇంజనీర్‌గా పనిచేశారు. ప్రస్తుతం నా అనే వాళ్లేవరూ లేరు. అప్పటినుంచి రూపేష్ ప్రతిరోజూ ఆమె దగ్గరికి వెళ్లి మాట్లాడేవారు. ఆమె స్వాభిమానంగల మహిళ. తామంతా ఉన్నాం అనే భరోసా ఇవ్వడానికి రోజూ ఆమెతో కూర్చొని మాట్లాడుతూ ఉండేవాడు రూపేష్. అలా వారిపైన నమ్మకం కలిగిన తర్వాత ఒక మంచి ఇంటిని కిరాయికి మాట్లాడి అందులోకి ఆమెను చేర్చాడు. అదే అనాథ వృద్ధులకు ఆశ్రమంగా మారింది. ఆమె పాటలు బాగా పాడుతుంది. చనిపోయే ముందు ఆమె పాటల్నీ ఒక ఆల్బమ్ రిలీజ్ చేయాలని చూస్తోంది. రూపేష్ అనాథాశ్రమాన్ని, వృద్ధాశ్రమాన్ని ఆయన కుటుంబ వేతనంతో నడుపుతున్నారు. రాబోయే కాలంలో రూపేష్ వందమంది పిల్లలకు మద్దతుగా ఉండాలని అనుకుంటున్నారు. గిరిజన పిల్లలకు మంచి విద్య, ప్రభుత్వ సేవలందేలా ప్రయత్నించడమే ఆయన లక్ష్యం.

- అమల తిలారు



నా కళ్లతో

ఇదో పాజిటివ్ ం

పర్యావరణాన్ని నాశనం చేస్తూ మానవాళి పరుగు తీస్తుంటే దాన్ని కాపాడుకో
మిశ్రా. పదివేల కిలోమీటర్ల పాటు సాగే ఆ సైకిల్ యాత్రలో ప్రతి మలుపులో ప్రకృతి
పాఠాల్ని పదిమందికి పంచుతూ కదులుతాడు. ఆరు నెలల యాత్రా కాలంలో
సంకల్పం. కార్బన్ నెగటివ్ క్యాంపెయిన్ పేరుతో భారత్‌లోని 300పైగా యూనివర్శి
గురించి ప్రసంగిస్తాడు. అలా తాను చేసిన ఓ భారీ ప్రసంగం గిన్నిస్ రికార్డుకెక్కిం
కళకళలాడుతుంటుంది. తన లక్ష్యంలో భాగమైతే పర్యావరణానికి ఆప్త మిత్రుల
దేశాలకు తిరుగుతోన్న అరవింద్‌దో పాజిటివ్

ప్రతి ఒక్కరూ తమ జీవితంలో మార్పు కోరుకుంటారు. మార్పు మన జీవితంలోనే కాదు మన ఆలోచనల్లోనూ రావాలంటాడు 28 ఏళ్ల ఈ పూర్వ అసిస్టెంట్ ప్రొఫెసర్ అరవింద్. కాన్పూర్‌లోని ఓ మారుమూల గ్రామంలో పుట్టిన అరవింద్ చిన్ననాటి జ్ఞాపకాలు మట్టి ఇంటి పరిసరాలతో ముడిపడివున్నాయి. ఇంజినీరింగ్ విద్య తర్వాత సింగపూర్, ఫ్రాన్స్ వంటి దేశాల్లో విలాసవంతమైన జీవితాన్నీ చవి చూశాడు. మినిమలిస్టిక్‌గా బతకడం అందరికీ సాధ్యపడకపోయినా అది అసాధ్యమైతే కాదనేది తన ఆలోచన. పర్యావరణ మార్పుకి పెద్ద ప్రణాళికతో పనిలేదు. ప్రతి కుటుంబంలో ఇంధన శక్తి పొదుపు ద్వారా మంచి ఫలితాన్ని సాధించగలమంటాడు అరవింద్. తక్కువ ఖర్చుతో మనిషి ఎక్కువ ఆరోగ్యాన్ని పోగేసుకోవాలంటే పచ్చని చెట్ల ఆవశ్యకత లేకపోలేదు. ఈ విషయాలని తన యాత్రతో భారత్‌లోని మారుమూల గ్రామాలకీ చేరవేస్తున్న తన ఆశయం వెనుక ఒక బలమైన కారణం లేకపోలేదు. 2010లో యాక్సిడెంట్ కారణంగా తన వెన్నెముక ఎక్కువ భాగం దెబ్బతింది. బయోమెకానిక్స్‌లో పట్టున్న తనకి శరీర మెకానిజం గురించి తెలుసుకోడానికి ఎక్కువ కాలం పట్టలేదు. వెన్నెముక పనితీరు గురించి తెలుసుకున్నాడు. యాక్సిడెంట్ కారణంగా డిస్క్ సమస్యతోపాటు వెన్నెముకకి ఇరువైపులా వుండే థెయికల్ శాక్ దెబ్బతినడంతో తీవ్రమైన నొప్పిని భరించాల్సి వచ్చేది. ఏ మాత్రం కదలలేని స్థితిలో మూడు నెలల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాల్సి రావడం, అది పెరాలసిస్‌కి దారితీసే ప్రమాదం లేకపోలేదంటూ వైద్యులు హెచ్చరించడం అతన్ని మరింత కలవర పరిచింది. జెర్మన్ ఏరో స్పేస్ కంపెనీలో ఉద్యోగం మానుకున్నాడు. త్వరగా కోలుకోడానికి సరైన వ్యాయామంతో పాటు పోషకాహారం ఎంతగా తోడ్పడుతుందో తెలుసుకున్నాడు. అయితే కలుషిత వాతావరణం ద్వారా కలుషిత ఆహారాన్నే మనం తీసుకుంటున్నామనే విషయం బోధపడింది. తనకే కాదు భూమి మంచాన పడిందని అర్థం చేసుకున్నాడు. కాలుష్యమనే వ్యాధికి కారణం మనిషి చర్యలేనని తెలుసుకున్నాడు. పర్యావరణ పరిరక్షణకు తన వంతు ఏదో చేయాలని తీవ్రంగా తపించిన అరవింద్‌కు సి-నెగటివ్ యాప్ ఆలోచన తట్టింది. వరల్డ్ రిసోర్స్ ఇన్‌స్టిట్యూట్(డబ్ల్యుఆర్‌ఐ),



గ్రీన్‌హౌస్ గ్యాస్(జిహెచ్‌జి) వెహికల్ సర్టిఫికేషన్ ఏజెన్సీ(విసిఎ-యుకె), యుఎస్ ఎన్వైర్ మెంట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(ఇపిఎ) ప్రమాణాల ఆధారంగా రూపుదిద్దిన ఈ యాప్ ద్వారా ఒక వ్యక్తి దైనందిన చర్యల ద్వారా విడుదలయ్యే సిఒ2, ఎన్2ఒ, మీథేన్ వంటి గ్రీన్ హౌస్ వాయువుల పరిమాణాన్ని తెలుసుకోవచ్చు. కార్బన్ ఫుట్ ప్రింట్స్ నుండి కాపాడుకునే ప్రత్యామ్నాయ మార్గాలనీ తెలిపే ఈ యాప్‌ని ప్రజలకి చేరువ చేయాలనుకుని సైకిల్ యాత్ర మొదలెట్టాడు.

ట్రాన్స్ ఇండియా చుడుతూ...

పర్యావరణ మార్పు దిశగా ఢిల్లీలో ప్రారంభమైన ఈ సైక్లింగ్ క్యాంపెయిన్‌లో ట్రాన్స్ ఇండియా భాగమయ్యింది. పర్యాటక ప్రాంతాలుగా పేరొందిన జైపూర్, అహ్మదాబాద్ కంటే ముందు గోవా, గుజరాత్, మహారాష్ట్ర, దాద్రా నగర్ హవేలి, డయ్యూ డామన్ వంటి పశ్చిమ తీరాల్లో పర్యటించి కార్బన్ ఉద్గారాలపై గణాంకాలతో సహా ప్రసంగించాడు. అక్కడితో తన ప్రయాణం ఆగలేదు. కలకత్తా నుంచి ఒడిశా భువనేశ్వర్ మీదుగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, కాకినాడ, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, హైద్రాబాద్, సూర్యాపేట్, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, మెట్టు, తిరుపతి వంటి తెలుగు ప్రాంతాల్ని మార్క్ చేసుకున్నాడు. ఇటీవలే గుర్గావ్ నుండి డెహ్రాడున్ వరకు సుమారు 300 కి.మీ 24 గంటల్లో పూర్తిచేసుకుని ఒక రికార్డు సృష్టించాడు. మన దేశంలోని మారుమూల గ్రామాలతోపాటు విదేశాల్లోనూ పర్యటించే అవకాశం

యాత్ర





ాలని ఓ యాత్ర చేపట్టాడు అరవింద్ స్నేహం చేస్తూ బతకడమెలా అనే జీవిత టి మందిలో మార్పు తేవాలనే మహో ేల్ని సందర్శించి కర్బన ఉద్గారాల ప్రభావం ది. తన కళ్లతో చూస్తే ప్రపంచం పచ్చగా ుతారు. కార్బన్ నెగటివ్ లక్ష్యంతో వివిధ యాత్ర.

అందుకున్నాడు. కాలుష్య ప్రభావం ఎక్కువగా భూగర్భజలాలపై పడుతోంది. వాతావరణంలో వెలువడుతున్న కార్బన్ ఉద్గారాలు అధికంగా సముద్ర గర్భంలో పేరుకుపోతున్నాయి. శిలాజ ఇంధనాలు, పర్యావరణ కలుషితాల కారణంగా ఏడాదికి నలభై బిలియన్ టన్నుల కార్బన్ ఉద్గారాలు సముద్ర గర్భంలోకి చేరుతున్నట్లు కొన్ని నివేదికలున్నాయి. ఇలాంటి తీవ్ర పరిస్థితుల్లో సముద్ర జీవాలు అంతరించిపోవడంతోపాటు సముద్ర పర్యావరణ వ్యవస్థ పూర్తిగా దెబ్బతినే ప్రమాదం వుంది. రెండవ ప్రపంచ యుద్ధం, పారిశ్రామిక విప్లవం కారణంగా పర్యావరణంలో చోటుచేసుకున్న మార్పులతోపాటు కాలుష్య నివారణ చర్యలని అందరికీ తెలిపేందుకు వివిధ దేశాల్లో అరవింద్ ప్రసంగాలు కొనసాగుతున్నాయి. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా నిర్వహించిన సి-నెగటివ్ సైకిల్ యాత్రలో ఎంతో మంది ప్రకృతి ప్రేమికులు కలసి కదిలారు. మారుమూల గ్రామాలతో పాటు మెట్రో నగరాల్లో నిర్వహించిన పర్యావరణ అక్షరాస్యతా కార్యక్రమాలు మార్పుకి దోహదపడుతున్నాయి. 200పైగా ప్రముఖ యూనివర్సిటీలు, కార్పొరేట్ సంస్థలు, కళాశాలలు ఐఐటి కాన్పూర్, ఐఐఎమ్ అహ్మదాబాద్, టిఐఎఫ్ఆర్ బెంగళూరు, ఐఐటి గువహతి వంటి విశ్వవిద్యాలయాల్లో ప్రసంగించాడు. 2014 మార్చిలో డెహ్రాడున్‌లో గ్రాఫిక్ ఎరా యూనివర్సిటీలో 139 గంటల 42 నిమిషాల 49 సెకన్ల పాటు ఓ సుదీర్ఘ ప్రసంగాన్నిచ్చి గిన్నిస్ ప్రపంచ రికార్డ్‌లో పేరు నమోదుచేసుకున్నాడు అరవింద్.



సి-నెగటివ్ క్యాంపెయిన్ కోసం ప్రపంచ యాత్ర చేసిన అరవింద్‌కి వివిధ దేశాల్లో ప్రజల ఆచార వ్యవహారాలు ఆశ్చర్య పరిచాయి. ఈజిప్ట్ యాత్రలో భాగంగా బెల్జియం చేరుకున్న అరవింద్‌కి పరిచయమైంది స్థానిక యువతి. ఇప్పటికీ పురాతన నమ్మకాలతో ముడిపడి జీవిస్తున్న ఈజిప్ట్‌వాసుల గురించి ఆమె ద్వారా తెలుసుకున్నాడు. మహిళా స్వేచ్ఛ వంటి విషయాల్లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీకి తేడాలు తెలిశాయి. బెల్జియంలో వివిధ సంస్కృతులకు చెందిన ప్రజల మధ్య ఆహ్లాదకర వాతావరణం కనిపిస్తే ఈ ప్రపంచానికి దూరంగా మారుమూల ప్రాంతాల్లో జీవిస్తున్న తెగలు టిబెట్‌లో తారసపడ్డారు. టిబెట్‌కి చెందిన ఓ 12 ఏళ్ల చిన్నారికి ట్రెయిన్ అంటే తెలీదు. భారత్-పాక్ సరిహద్దు ప్రాంతమైన దక్షిణ రాజస్థాన్‌లో కాశ్మీర్ గురించి వినని ప్రజలు పరిచయమయ్యారు. ఇక ఉత్తర కొరియాలోని మారుమూల ప్రాంతాల్లో ప్రజలు ఐరాస, మానవ హక్కుల గురించి అనర్గళంగా మాట్లాడగలగడం అరవింద్‌ను ఆశ్చర్యపరిచింది. అయితే ప్రతి దేశంలోనూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలు ముందడుగేయడం గొప్ప పరిణామమంటాడు అరవింద్. పర్యావరణ సమస్యలపై ప్రసంగించేందుకు సి-నెగటివ్ యాత్రను మరిన్ని దేశాల్లో చేయనున్నాడు.

- అద్దేపల్లి శర్వాణి

ఎర్రెర్రని ఎరుపు

ఎరుపు గుర్తు పీడనపై పోరాటమో
త్యాగానికి ప్రతిరూపమో
ఆకలికి సంకేతమో
ఆందోళనకు చిహ్నమో
అందానికి అనుబింబమో
దాస్యానికి ప్రతిఘాతమో
ఎరుపు ఒక చోట రారాజు
ఒక చోట రారాణి!
హరివిల్లులో ఆరు రంగులు
తిరగబడ్డాయి
రాకేక్రై నిల్చిన ఎరుపు
అన్ని చూపుల్ని ఆకర్షిస్తూంది
ఎరుపును బహిష్కరించాలంటూ
ఆరు రంగుల సమ్మె ప్రకటనకు
వరదగుడి దిగాలుగా కూర్చుంది!
శ్రోతల దాహార్తికి గానామృతం పోసి
గాత్రాలకు గాన కోకిల బిరుదైన నేను
రామ చిలుక లంగరు ఎర్రముక్కు
చందంముందు
నా రూపం కీతబడింది
సభచేసిన పక్షుల ముందు
కోకిల ప్రశంస జల్లులు!
తొలిసంధ్యలో మలి సంధ్యలో
తూర్పు పడమరలు
అరుణారుణ మయ్యాక
అన్ని చూపులు అటే దారి మళ్లాయి
లేలేత నీలి వస్త్రాల్లో
నీ ముందు నా అందం తేలిపోతోంది
సూర్యుడిపై ఆకసం
అభియోగం మోపుతోంది!
కవి వర్యుల వర్ణనలో
స్త్రీకి ఉపమానం బంగారం
అబ్బుర పరిచే పసిడి రంగును
అలంకరించిన హారాన్ని కాక
అందులో వొదిగిన కెంపుపై
చూపులు వాలి చూస్తున్నాయి!
తెలుపు ఓడితే నలుపు
రాజ్యం అధిష్టిస్తుంది
నలుపును జయించటానికి
ఎరుపు యుద్ధం ప్రకటిస్తుంది!
ఒకటి కాదు రెండు కాదు
విశ్వవ్యాప్తంగా
నూటాయాభై దేశ రాజకీయ పతాకాల్లో
క్రమబద్ధమై అర్థవంతమై
సందేశమైఎరుపు విరాజిల్లుతుంది! -

- అడిగోపుల వెంకరత్నమ్
9848252946

కవిత్వం

నన్నో పుస్తకాన్ని చేసిందామె...



నేనో ఖాళీ పుస్తకాన్ని
చలనం లేని చిత్తులో పడి కొట్టుకుంటున్నా...
ఎక్కడి నుంచో ఆమె వచ్చింది.....
ఆమెతో పాటే వెలుగూ వచ్చింది...
చంటిపాపలా నన్ను చేతుల్లోకి తీసుకుంది
నోటితో ఉఫ్‌మని ఊదింది....
ఒంటికంటిన దుమ్మంతా దూరమైపోయింది....
అప్పుడే స్నానం చేసిన బుజ్జాయిలా ఉన్నా...
అరచేతులతో మర్దనా చేసింది
మెరిసిపోతున్న నన్ను నేను చూసుకున్నా...
నీలం రంగు కలంతో
నా మీద చక్కని అక్షరాలు అద్దింది...
నాలో ఏదో చెప్పలేని శక్తి ప్రవహించింది...
అరచేతుల్లో భద్రంగా దాచి ఎక్కడికో తీసుకెళ్లింది...
చాలా మంది పిల్లలున్నారక్కడ...
వింతగా చూస్తున్నారంతా నన్ను
ఒక్కొక్కరినీ వచ్చి అక్షరాలను చదవమంది...
నన్ను తాకుతున్న వారంతా వింత వెలుగుతో ప్రకాశిస్తున్నారు...
అందరి చేతుల్లోకి మారుతున్నాను...
పెరిగిపోతున్న నా విలువకు నాకే ఆశ్చర్యమేసింది..
చెత్తలో పడిన నన్ను చిత్రంగా మార్చేసిందామె...
సార్థక నామధేయురాల్ని చేసింది...
నాలో అక్షరాలతో ఆనందాన్ని నింపి
నన్నో మంచి పుస్తకాన్ని చేసిందా వెలుగు...ఆమె నా
ఉపాధ్యాయురాలు...!

- అమూల్యాచందు కప్పగంతు
9059824800

అమ్మ భాషే ముద్దు

తెలుసా

❍ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21 వతేదీన అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ప్రపంచమంతా జరుపుకుంటుంది. బహుభాషాతనానికి, భాషా-సాంస్కృతిక భిన్నత్వాన్ని గుర్తించేందుకు అవగాహన కోసం ఈ రోజును జరుపుకుంటారు.

❍ భారత రాజ్యాంగంలోని 343 వ అధికరణం దేవనాగరి లిపిలోని హిందీని అధికార భాషగా గుర్తించింది.

❍ హిందీ, ఇంగ్లీషుతో కలిపి భారతదేశంలో 24 అధికార భాషలున్నాయి. అవి 15 ఇండో-ఆర్యన్ 4 ద్రావిడ, 2 టిబెటో-బర్మన్, 1ముండా భాషలున్నాయి.

❍ భారతదేశంలో మొత్తం 1652 మాతృభాషలున్నాయి. వీటిలో ఎక్కువగా 150 భాషలను మాట్లాడుతున్నారు.

❍ 99 శాతం ఉర్దూ క్రియలు సంస్కృత, ప్రాకృత మూలాల నుంచి వచ్చినవేనట.

❍ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని యునెస్కో 1999 నవంబర్ 17న తొలిసారిగా ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ మాత్రం 2008లో అంతర్జాతీయ భాషా దినోత్సవంగా ప్రకటించింది.

❍ 1950 రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగానే 1965లో ఇంగ్లీషు అధికార భాష హోదాను కోల్పోయింది. (హిందీతో సమానంగా) తర్వాత హిందీని పూర్తి స్థాయిలో అమలుపరచి ఇంగ్లీషును అదనపు అధికార భాషగా కొనసాగించాలని ప్రభుత్వం భావించింది. కానీ దక్షిణాది రాష్ట్రాల్లో హిందీ అంతగా ప్రాచుర్యం పొందకపోవడంతో జంట భాషల పద్ధతి కొనసాగుతూ ఉంది.

❍ భారతదేశంలోని అతి ప్రాచీన భాషలైన సంస్కృతం, తమిళంతోబాటు తెలుగును కూడా 2008, అక్టోబరు 31న భారత ప్రభుత్వము గుర్తించింది.

❍ కేంద్రం నుంచి ఎపికి ప్రభుత్వపరమైన వ్యవహారాలన్నింటికీ హిందీ, ఇంగ్లీషులోనే జరుపుతారు. ఎపి నుంచి మాత్రం తెలుగు, ఇంగ్లీషులోనే జరుగుతాయి.

❍ భారతదేశంలో కొన్ని భాషలను 50 లక్షల మందిపైనే మాట్లాడుతున్నప్పటికీ అధికార హోదా కల్పించలేదు. వీటిని హిందీలో ఒక భాగంగానే భావిస్తారు. బీహార్‌లోని ఆంగిక, బోజ్‌పురి, మాగధి భాషలు, రాజస్థానీలు మాట్లాడే మార్వారీ, మేవారీ, షెఖావతీ భాషలన్నీ ఈ కోవలోకి చెందినవే.

❍ ప్రపంచవ్యాప్తంగా 7వేల భాషలు మాట్లాడుతున్నారని అంచనా. స్థానికులు గానీ, స్థానికేతరులుగానీ ఎక్కువ మంది మాండరిన్, ఇంగ్లీషు, స్పానిష్ భాషలు ఎక్కువగా మాట్లాడుతున్నారు.

❍ అరబిక్, మాండరిన్, జపనీస్, కాంటనీస్, కొరియన్ భాషలు ఇంగ్లీషు మాట్లాడే వారికి ఇవి నేర్చుకోవాలంటే చాలా కష్టమట.

❍ ప్రపంచంలో అంతరించిపోతున్న భాషలు సంరక్షించడానికి సంస్థ ఉంది. ఇది వాటికోసం ఆర్థిక సహాయంతోబాటు సమయాన్ని కూడా కేటాయిస్తుంది.

❍ ఉత్తరప్రదేశ్ అధికారిక భాష సంస్కృతం.

❍ పర్షియన్ భాష తమిళం కంటే హిందీకి దగ్గరగా ఉంటుంది.

❍ హిందీ, ఉర్దూ భాషలు ఇంచుమించు ఒకే భాష కిందకు వస్తాయి. ఎందుకంటే ఇవి ఒకదానికొకటి దగ్గరగా పోలి ఉంటాయి.

❍ ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో హిందీ 2 వస్థానంలో, బెంగాలీ 7వ స్థానంలో, పంజాబీ 10 వ స్థానంలో ఉంది.



❍ ప్రపంచవ్యాప్తంగా హిందీ మాట్లాడేవారు 970 మిలియన్లు, బెంగాలీ 250 మిలియన్లు, పంజాబీ 120 మిలియన్లు మంది ఉన్నారు.

❍ పదిలక్షల మంది కంటే తక్కువగా మాట్లాడే భాష కూడా ఒకటుంది. అదే మినికాయ్ దీవులలోని మాల్ భాష.

❍ భారత రాజ్యాంగం 18 ప్రాంతీయ భాషల జాబితాను గుర్తించింది.

❍ భారతదేశంలో తెలుగు మాతృభాషగా 8.7కోట్ల మంది మాట్లాడుతున్నందున(2001)ప్రాంతీయ భాషలలో మొదటి స్థానంలో నిలిచింది. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషలలో 13వస్థానంలో, భారతదేశంలో హిందీ, ఇంగ్లీషు తర్వాత 3వ స్థానంలో కూడా తెలుగు ఉంది.

కథ

అంకురం

గన్నవరపు నరసింహమూర్తి
9441753974



"మామిడిపల్లి అడ్డురోడ్డు" గట్టిగా అరిచిన కండక్టర్ అరుపుకి ఉలిక్కిపడి కళ్లు తెరిచాడు సారధి.. అప్పటికే బస్సులోంచి కొందరు దిగుతున్నారు. సారధి వెంటనే లేచి తన బ్రీఫ్‌కేస్ తీసుకొని పరుగున డోర్ దగ్గరికి వెళ్లి కిందకు దిగుతుండగానే బస్సు కదిలి పోసాగింది...

అది ఒక చిన్న బస్టాప్.. పాడైపోయిన రేకులతో వేసిన షెడ్ ఉంది..ఎండ బాగా కాస్తుండటంతో పరుగున వెళ్లి ఆ షెల్టరులోకి వెళ్లాడు.. పక్కనే రెండు కిల్లీ బడ్డీలు, ఆ పక్కనే ఒక చిన్న కాకా హోటలు ఉన్నాయి. బస్టాండ్ పక్కనే నాలుగైదు ఆటోలున్నాయి..

బస్సు దిగిన సారధిని చూడగానే ఇద్దరాటోవాళ్లు అతని దగ్గరకొచ్చి "ఏ ఊరెళ్లాలి సార్.." అని అడిగారు.. "వెదుళ్లపల్లి వెళ్లాలి..వస్తారా?" అని అడిగాడు సారధి. వెదుళ్లపల్లా..ఆ ఊరికి ఆటోలు వెళ్లవు..ఎదురుగా ఉండే చంపావతి ఏరు దాటాలి...ఆ రేవు దగ్గర కెళ్లండి. అక్కడ ఓ గంటలో పడవ బయల్దేరుతుంది" అని వాళ్లు వెళ్లిపోయారు..

పడవలో వెళ్లాలన్న వాళ్ల మాటలు అతనికి ఆశ్చర్యం కలిగించసాగాయి.. వెదుళ్లపల్లి వెళ్లాలంటే విశాఖపట్నంలో బస్సు ఎక్కి మామిడిపల్లి అడ్డురోడ్డు దగ్గర దిగితే అక్కడికి వెదుళ్లపల్లి చాలా దగ్గర అని ఎవరో చెబితే అతను బయలుదేరి వచ్చేశాడు..

పడవకి ఇంకా గంట సమయం ఉండటంతో పక్కనే ఉన్న హోటల్లోకి వెళ్లాడు. పేరుకే హోటల్ కానీ ఆ లక్షణాలేవీ దానికి లేవు..లోపల వాతావరణం ఏం బాగులేదు. కర్ర బెంచీల మీద కడగని ప్లేట్లు, వాటి మీద ఎగురుతున్న ఈగలతో చాలా భయంకరంగా ఉంది...

అక్కడ కౌంటర్ ముందు కూర్చున్న వ్యక్తితో "వెదుళ్లపల్లి ఎలా వెళ్లాలో చెబుతారా?" అని అడిగాడు. అతను సారధి వైపు తేరిపార చూస్తూ "వెదుళ్లపల్లా?" అని ఆశ్చర్యంగా చూసాడు.

"అవును..నాకు కొత్తగా టీచరు ఉద్యోగం వచ్చి ఆ ఊళ్లో వేశారు..జాయినవడానికి వెళుతున్నాను" అన్నాడు... అతను వెంటనే "అప్పన్నా! రేగులపాడు టీచరమ్మ గారు ఈ రోజు వచ్చారా?"అని గట్టిగా అడిగాడు.

వాడు టిఫిన్ ప్లేట్లు పట్టుకొని లోపలినుంచి వస్తూ "వచ్చారయ్యా! ఇప్పుడే టీ తాగి రేవు దగ్గరకు వెళ్లిపోయారు..."అని చెప్పాడు.

"ఈ బాబుని నువ్వు రేవు దగ్గరకు తీసికెళ్లి ఆవిడగార్ని చూపించు" అని వాడికి చెప్పి సారధి వైపు తిరిగి "మీరు వాడితో వెళ్లండి...అక్కడ మధుమతి టీచర్ గారు కూడా మీరు వెళ్లే వెదుళ్లపల్లి వైపు వెళతారు. ఆవిడతో వెళ్లిపోండి..." అని చెప్పాడు.

సారధి అతనికి థ్యాంక్స్ చెప్పి అప్పన్నతో రేవు వైపు బయలుదేరాడు..

అక్కడికి రేవు ఒక అర కిలోమీటరు దూరం ఉంది. పచ్చని చెట్లు మధ్య సన్నని మట్టిదారి...వర్షం పడటం వల్ల బురదగా ఉంది.

సారధి ప్యాంటు మడచి వడివడిగా అడుగులేస్తూ రేవుకి చేరుకున్నాడు.. అప్పన్న అప్పటికే అక్కడికి చేరుకున్నాడు. రేవు దగ్గర అప్పటికే పడవలో చాలా మంది మనుషులున్నారు.. ఒక పక్క కూర బుట్టలు, సామాన్లతో నిండు గర్భిణిలా ఉంది ఆ పడవ.

బహుశా ఆ చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు ఆ పడవే ఆధారం కాబోలు జనం రద్దీ బాగా ఉంది..

ఇంతలో అప్పన్న "టీచరమ్మగారూ" అంటూ గట్టిగా పిలిచాడు. ఆ పిలుపుతో ఆ గుంపులో ఉన్న ఓ పాతికేళ్ల అమ్మాయి అతని వైపు తిరిగి "ఏం అప్పన్నా" అంటూ వాళ్ల దగ్గరకు వచ్చింది..

చూడటానికి ఆమె సన్నగా, తెల్లగా అందంగా ఉంది. పొడవైన జడ, కాటన్ డ్రెస్‌లో చాలా సింపుల్‌గా కనిపించింది.

"అమ్మగారూ..ఈ బాబుగారు ఎదుళ్లపల్లి ఎల్లాలట..మీతో తీసికెళ్లమని మా ఓనరుగారు చెప్పారు" అంటూ సారధిని చూపించి అతను వెళ్లిపోయాడు.

ఆమెను చూడగానే...సారధి "నమస్తే మేడం..నాపేరు సారధి..నాకు మొన్న డియస్సీలో టీచరుగా పోస్టింగొచ్చింది. వెదుళ్లపల్లిలో వేశారు..నాకీ ప్రాంతం గురించి అస్సలు తెలియదు..ఆ హోటలతన్ని అడిగితే మీరు కూడా అక్కడికే వెళ్తున్నారు అని చెప్పారు.."అన్నాడు అమెతో పడవ ఎక్కుతూ...

అప్పటికే పడవ పూర్తిగా నిండిపోయింది. "నమస్తే! నేను వెదుళ్లపల్లి వెళ్లను కానీ మీకు దారి

చూపిస్తానులెండి...నేను పనిచేస్తున్న ఊరికి మీరు వెళ్లబోయే వెదుళ్లపల్లి నాలుగు కిలోమీటర్లు ఉంటుంది. అక్కడనుంచి మీరు నడిచి వెళ్లిపోవచ్చు" అంది ఓ మూలనున్న బస్తా మీద కూర్చుంటూ...

పడవ మెల్లగా ఏటిలో సాగిపోతోంది...జనాలు, సామాన్లతో అది రద్దీగా ఉంది...నిలబడటానికి కూడా జాగాలేదు...జనాల్లో చాలామంది చొక్కా కూడా ధరించని గిరిజనులు...మధుమతిలాంటి అమ్మాయిలు ఓ ఐదుగురున్నారు...బహుశా వాళ్లు కూడా టీచర్లై ఉంటారు...

పడవని ఇద్దరు మనుషులు పెద్ద గడకర్రల సాయంతో ఏటి ప్రవాహానికి అడ్డంగా మళ్లిస్తూ ముందుకు వెళ్తుండటాన్ని అతను ఆశ్చర్యంగా చూడసాగాడు.

ఏటి తీరం కావడంతో ఎక్కడి నుంచో చల్లని గాలులు వీస్తుండటంతో అతనికి హాయిగా ఉంది. మధుమతి ఏటి వైపు చూస్తూ ఏదో హమ్మింగ్ చేస్తూ కనిపించింది.

"మేడం... మీరెన్నాళ్ల నుంచి ఇక్కడ పనిచేస్తున్నారు? ఇంత దూరంలో ఈ కొండల్లోని గిరిజన గ్రామాల్లో టీచరుగా పని చెయ్యటం కష్టంగా అనిపించటం లేదా? ట్రాన్స్‌ఫర్‌కి ప్రయత్నించటం లేదా?" ఆమె దగ్గరకు వెళ్లి అడిగాడు. "నా కిష్టమయ్యే ఇక్కడ చేరాను...ఇంక ట్రాన్స్‌ఫర్ అవసరం ఏముంది" ఆమె సమాధానం ఆశ్చర్యం కలిగించింది సారధికి..

"మేడం! మీరు ఎక్కడ చదివారు...నేనైతే నా చదువంతా విశాఖలోనే అనుకోండి. నిజం చెప్పాలంటే నాకీ ఉద్యోగం అసలిష్టం లేదు...మానాన్నగారి పోరు పడలేక చేరుతున్నాను. అయినా ఈ ఉద్యోగానికి కూడా ఎంత పోటీయో..వీళ్లిచ్చిన ఈ తక్కువ జీతానికి ఇంతదూరం రావాలా చెప్పండి? నేను ఆంధ్రా యూనివర్సిటీలో ఎమ్మెస్సీ చదివాను... ర్యాంకర్ని..జీఆర్ఈలో కూడా మంచి ర్యాంకు వచ్చింది...అమెరికాలోని కాలిఫోర్నియా యూనివర్శిటీలో ఎమ్మెస్‌లో సీటు కూడా వచ్చింది..మళ్లీ నెల అమెరికా వెళ్లవలసిన సమయంలో ఇది రావడంతో పరిస్థితి మారిపోయింది. నాన్నగారు పట్టుబట్టడంతో చేరుతున్నాను... హాయిగా అమెరికాలో చదివి ఉద్యోగం చేసుకోవలసిన నేను ఇలా ఈ కొండల్లో పడ్డాను" అన్నాడు సారధి...

అతని మాటలు ఓపిగ్గా విన్న మధుమతి కొద్దిసేపు మౌనం దాల్చింది... ఆ తరువాత చెప్పడం మొదలు పెట్టింది.."నేను బిట్స్ పిలానీలో ఎమ్మెస్సీ చదివాను...ఆ తరువాత బిఈడీ చేసాను..నాకు టీచరు ఉద్యోగమంటే ఇష్టం కాబట్టి ఇందులో చేరాను.."

"బిట్స్ పిలానీలోనా...మరి హాయిగా ఏ అమెరికాకో వెళ్లిపోకుండా ఈ కొండల్లో ఎందుకండీ చేరారు..." అన్నాడు ఆశ్చర్యపోతూ...బిట్స్‌పిలానీలో చదివినామె ఇక్కడ టీచరుగా చేరడం అతనికి అర్థం కావడం లేదు.

"నాన్నగారు రాష్ట్ర ప్రభుత్వంలో ఐఎఎస్ ఆఫీసర్.. ఏం బిట్స్ పిలానీలో చదివితే అమెరికా వెళ్లిపోవాలా? ఇలాంటి గిరిజన పల్లెల్లో పని చేయకూడదా?" ఆమె కనుబొమ్మలు ఎగరేస్తూ అడిగింది.

"ఐఐటీల్లో, బిట్స్‌పిలానీల్లో చదివిన ప్రతీ వాళ్లకు అమెరికా వెళ్లే అవకాశాలు ఎక్కువ. 90 శాతం అక్కడ చదివిన అక్కడే సెటిలవుతారు. వాటిల్లో చదువుకున్నవాళ్లకు ఇక్కడ సరియైన ఉద్యోగాలుగానీ, మంచి జీతాలిచ్చే కంపెనీలుగానీ లేవు. అందుకే అడిగాను" సారధి తనకి తెలిసిన విషయాన్ని ఆమెతో చెప్పాడు.

"అలాంటిదేం లేదు..అది మన భావం. ఐఐటీలను దేశం కోసం మంచి ఇంజనీర్లను, సైంటిస్టులను తయారు చెయ్యాలనీ తద్వారా దేశాన్ని అభివృద్ధిపర్చాలనే ఉద్దేశ్యంతో ప్రారంభించారు. ఇవాళ చాలామంది కేవలం డబ్బు సంపాదన కోసం ఇతర దేశాలకు వెళ్లిపోతున్నారు. ప్రజల సొమ్ముతో ఐఐటీల్లో చదువుకునే వాళ్లు మన దేశంలో మన ప్రజల కోసం పనిచెయ్యకుండా ఇతర దేశాలకు వెళ్లి వాళ్ల కోసం పని చెయ్యడం నిజంగా దౌర్భాగ్యం.."ఆమె ఆవేశంతో చెబుతుంటే సారధి మౌనంగా వినసాగాడు.

ఇంతలో పడవ రేవుకి చేరడంతో ఆమె చెప్పడం ఆపి పదండీ రేవు వచ్చింది..ఇక్కడ దిగి మనం నాలుగు కిలోమీటర్లు నడిస్తే మీ వెదుళ్లపల్లి అడ్డరోడ్డు వస్తుంది. అక్కడికి వెదుళ్లపల్లి ఒక కిలోమీటరు..నేను పనిచేసే రేగులపాడు ఆ పక్కనే ఉంటుంది" అంటూ తన బ్యాగు తీసుకొని పడవవాడు వేసిన వాలు బల్లపై జాగ్రత్తగా అడుగులు వేస్తూ కిందకు దిగింది. సారధి కూడా ఆమె వెనుకే దిగాడు.

అప్పటికే ఎండ బాగా కాస్తోంది. సారధికి ఆ ఎండలో నాలుగు కిలోమీటర్లు నడవాలంటే భయం వేసింది. ఇవేమీ పట్టని మధుమిత వడివడిగా అడుగులు వేస్తూ నడుస్తుంటే సారధి ఆమెను అందుకోలేకపోతున్నాడు. అతని వాలకం చూసి మధుమిత దగ్గర్లోనే ఉన్న ఒక మర్రి చెట్టు కింద ఆగింది. సారధికి ఆ చెట్టు నీడ హాయిగా అనిపించసాగింది.

" మీరు ఇలాంటి గిరిజన పల్లెలో పనిచేస్తున్నారు కదా మీకు సమయం ఎలా గడుస్తుంది?" నేనైతే మీలా ఉండలేనేమో" సారధి చెట్టు వేళ్ల మీద కూర్చుంటూ అడిగాడు.



"ఉదయమంతా స్కూల్లో పాఠాలు చెప్పడం..రాత్రిపూట వయోజనులకు చదువు చెబుతాను...ఇక శని, ఆదివారాల్లో చుట్టు పక్కల

తండాలకెళ్లి వాళ్ల సమస్యల్ని పై అధికారులకు తెలియజేస్తుంటాను. క్రితం సంవత్సరం డెంగ్యూ, చికెన్‌గున్యా జ్వరాలతో వేలాది గిరిజనులు బాధపడితే నేను ఓ స్వచ్ఛంద సంస్థ సహాయంతో కలెక్టర్‌కి, వైద్యాధికారులకి తెలియచేసి వైద్య బృందాలను రప్పించి వాళ్లని కాపాడాం..." మధుమిత మంచినీళ్లు తాగుతూ చెప్పింది..

"ఇంత చిన్న వయస్సులో ఇంత కష్టపడటానికి కారణం ఏమిటి మధుమితగారు"?

"నాన్నగారు చాలా సంవత్సరాలు గిరిజన ప్రాంతాల్లో ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పనిచేశారు. అప్పుడు మా ఇంటికి చాలామంది ప్రముఖ నాయకులు, హక్కుల సంఘం నేతలు నాన్నగారిని కలవడానికి వచ్చేవారు.. నేను 5వ తరగతి చదువుతున్నపుడు అనుకుంటాను ప్రముఖ ఐఎఎస్ ఆఫీసర్ శంకరన్ గారు మా ఇంటికి వచ్చారు...నాన్నగారు కూడా గిరిజనుల కోసం చాలా కష్టపడేవారు...నేను డిగ్రీ కొచ్చిన తరువాత అబ్దుల్ కలాం, నీటికోసం ప్రజల్ని చైతన్యపరచిన సందీప్ పాండే, పర్యావరణం విషయంలో చిప్కో ఆందోళన చేసిన సుందరలాల్ బహుగుణ, ఇప్పటికీ పర్యావరణం కోసం పోరాడుతున్న మేధాపాట్కర్, సమాజం కోసం కష్టపడుతున్న అన్నాహజారే, వీళ్లందరి గురించి, వీళ్ల నిరాడంబరత గురించి, సమాజం కోసం వాళ్లు చేసిన త్యాగాలు గురించి చదివాను... వాళ్లే నాలో స్ఫూర్తి నింపారు.." అమె నడుస్తూ చెబుతోంది..

"మీరు చెప్పింది నిజమే..వాళ్లంతా కొంత వయసు వచ్చిన తరువాత సేవ చెయ్యడం మొదలుపెట్టారు.. కానీ మీరు ఇంత చిన్న వయసులో" సారధి మాటలకు మధ్యలోనే అడ్డుపడుతూ మధుమిత మళ్లీ చెప్పడం మొదలు పెట్టింది.

"అదే కాదు...వాళ్లు కూడా నాలాగే...నేను వాళ్లంత గొప్పదాన్ని కాను...వాళ్లతో పోలికే లేదు నాకు.

"ఇక్కడ చేరిన కొత్తలో నేను కూడా మీలాగే ఆలోచించాను...కానీ ఇక్కడ చేరాక వీళ్ల జీవితాల్ని చూసిన తరువాత ఇక్కడినుంచి వెళ్లాలనిపించలేదు.. మన దేశంలో మనలాంటి చదువుకున్న వాళ్లు, ధనవంతులు హాయిగా జీవిస్తూ చాలా సౌకర్యాలు అనుభవిస్తున్నారు.. కానీ ఈ గిరిజనులకు విద్య లేదు, ఆరోగ్య సౌకర్యాలు లేవు..రోడ్లు, స్కూళ్లు అందని ద్రాక్షలు...ఇక్కడ పనిచెయ్యడానికి ఎవ్వరూ ముందుకు రారు...స్కూళ్లు ఖాళీ..డాక్టర్లైతే ఇటు పక్కకిరారు..తాగడానికి మంచినీరు కూడా దొరకని గ్రామాలు. కలుషితమైన కొండ గెడ్డల్లోని నీరే త్రాగాలి...ఎక్కడికెళ్లాలన్నా నడకదారే...బస్సులు కూడా వెళ్లలేని పల్లెలు...

మీరు చెప్పినట్లు నేను కూడా అమెరికా వెళ్లి హాయిగా ఉద్యోగం చేస్తూ బాగా సంపాదించవచ్చు...అప్పుడు నేను, మహా అయితే మా కుటుంబం బాగుంటుంది...కానీ అది స్వార్థమవుతుందనీ నా ఆలోచన..ఇవన్నీ సరే..ఈ అడ్డురోడ్డు నుంచి కొద్దిగా వెళితే మీ వెదుళ్లపల్లి వస్తుంది... అక్కడికెళ్లి కొన్నాళ్లు చూడండి...మీ కిష్టం ఉంటే పని చెయ్యండి..ఏదైనా ఇష్టం లేకపోతే వద్దు. అంటూ ఆమె రేగులపాడు వైపు సాగిపోయింది...

పదిహేను రోజుల తరువాత ...ఒకరోజు మధుమిత బస్సు దిగి పడవ కోసం రేవు దగ్గరకి నడవ సాగింది... ఆసమయంలో ఆమెకు సారధి గుర్తుకొచ్చాడు... ఆరోజు తరువాత అతను మళ్లీ కలవలేదు..టీచరుగా చేరాడో లేక వెనక్కి వెళ్లిపోయాడో కూడా తెలియదు. ఆరోజు అతనితో మాట్లాడినప్పుడు అతను ఈ గ్రామాల్లో పని చెయ్యలేడేమోననిపించింది ఆమెకు..

ఇంతలో దూరం నుంచి "మధుమితగారూ" అన్న పిలుపుతో వెనక్కి చూసింది. దూరం నుంచి రెండు పెద్ద బ్యాగులతో ఆయాసపడుతూ సారధి వస్తూ కనిపించాడు.. ఇప్పుడాశ్చర్యపోవడం అమె వంతైంది.

✦

గత స్మృతులు గుర్తున్నాయా..

సరిగ్గా పదేళ్ల క్రితం ఇదే రోజు మీరు ఏం చేస్తుండేవారు. అది ఎన్నో తారీఖు. అప్పుడు వాతావరణం ఎంత నమోదైంది. టి.విలో ఏ కార్యక్రమాన్ని చూశారు?? అని ఎవరైనా అడిగితే ఇవేం ప్రశ్న లని మీకు కోపం రావచ్చు. ప్రతి విషయాన్నీ గుర్తుంచుకోలేం కదా అని కొట్టిపడేయొచ్చు. ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానం చెప్పగల మేధావులున్నారు. జ్ఞాపక శక్తిలో ఐన్‌స్టీన్‌తో వీరికి పోటీలేదు. గుర్తుంచుకోడానికి ఎలాంటి టెక్నిక్స్ అవసరంలేదు. జీవితకాలంలో జరిగిన విషయాలన్నీ వారికలా గుర్తిండడానికి కారణం హైపర్‌థైమేషియా..... అతి కొద్ది మందిలో మాత్రమే గుర్తించిన ఈ అరుదైన స్థితి ఎలాంటి పరిణామాలని అందిస్తొందో తెలియాలంటే రెబెకా షారక్ గురించి తెలుసుకోవాల్సిందే. విషయాలని త్వరగా మర్చిపోవడం కొందరి సమస్య ఐతే ఎక్కువ ఐ క్యు వుండే వారు ఇంకొందరు. ఐతే తమ జీవిత కాలంలో చోటు చేసుకున్న ప్రతి సంఘటననీ గుర్తు పెట్టుకుని మరీ చెప్పగల వ్యక్తులున్న విషయం

ఇటీవల కొన్ని పరిశోధన ద్వారా వెల్లడైంది. ప్రపంచవ్యాప్తంగా ఈ అరుదైన స్థితిని కలిగున్న ఎనభైమందిలో షెరాక్ ఒకరు. బ్రిస్ బ్రేన్‌కి చెందిన పాతికేళ్ల షెరక్ తను తేదీతోపాటు చిన్న తనం నుండి ఇప్పటి వరకు తన జీవితంలో చోటు చే సుకున్న సంఘటలన్నిటినీ ఒక్కటి కూడా మరచిపోకుండా చెప్పేస్తుంది. అయితే పన్నెండు రోజుల శిశువుగా వున్న షారాక్‌ని తల్లి ముద్దాడటం, కార్‌లో తనతో కలసి ఫోటో దిగడం లాంటి సంఘటనలని ఇప్పటికీ గుర్తుంచుకోగలగడం స్థానికులని ఆశ్చర్యపరిచాయి. సొంత విషయాలే కాదు వారితో అంతగా ముడిపడిలేని విషయాలని కూడా వీరు గుర్తుంచుకోగలరు. జ్ఞాపక శక్తికి పేరు చెప్పగానే ఐన్ స్టీన్, స్టీఫెన్ హాకిన్స్, జూడిట్ పోల్గర్, గ్యారి క్యాస్పొరొవ్, విలియమ్ జేమ్స్ సిద్దిస్ గుర్తొచ్చేవారు. ఇప్పుడిక షారక్ లాంటి వారు గుర్తొస్తారేమో. చిన్నతనంలో కొన్ని విషయాలని త్వరగా అర్థం చేసుకోలేకపోవడంతో ఎక్కువ ఆలోచనల్లో పడేదట. తనకి ఊహ తెలిసినప్పటి నుండి మాత్రం అన్ని విషయాలూ తనకి గుర్తుండి పోయాయంటారు షారాక్. చిన్న తనంలో తను జరుపుకున్న ప్రతి పుట్టిన రోజునీ, అవి జరిగిన తేదీని కూడా ఆమె చెప్పేయగలదు. తను చదివిన హ్యారీపోటర్ కథలన్నీ ఇప్పటికీ గుర్తుండిపోయాయట. జరిగిపోయిన విషయాలన్నిటినీ గుర్తుపెట్టుకొని చెప్పగలిగినా ఆ అనుభవాలని గుర్తుచేసుకునే క్రమంలో వాటితో ముడిపడిన భావోద్వేగాలనీ వీరు అనుభవిస్తుంటారు. గత స్మృతులని అలవోకగా చెప్పేయగల ఈ అరుదైన లక్షణానికి కారణం (హైపర్ సుపీరియర్ ఆటోబయోగ్రఫికల్ మెమోరీ) హెచ్ ఎస్ఎఎమ్ లేదా హైపర్‌తైమేషియా. ప్రపంచవ్యాప్తంగా అతి తక్కువ మందిలో కనిపించే ఈ లక్షణాన్ని 2006లో మొట్టమొదట ఏజె అనే మహిళలో గుర్తించారు. హైపర్‌థైమేషియా వున్న వారితో మెదడు కాస్త పెద్ద పరిమాణంలో వుండటంతోపాటు వారు గ్రహించే విషయాలు మెదడులోని కాడేటెడ్ న్యూక్లియై, టెంపోరల్ లోబ్‌లో సమానభాగంలో నిక్షిప్తమవడం ప్రతిదీ గుర్తిండిపోయేందుకు దోహదపడుతోంది. క్యాలిఫోర్నియా యూనివర్సిటీలో జరిగిన పరిశోధనల్లో ఈ నిజాలు వెలుగులోకొచ్చాయి. ఈ అరుదైన లక్షణం వాళ్లకి గుర్తింపుతోపాటు తీవ్ర భావోద్వేగాలకీ గురిచేస్తోంది.

భారతంలో బంధాలకు మరో కోణం

తెలుగు, ఆంగ్ల భాషల్లో అనేక గ్రంథాలను రచించిన కడియాల జగన్నాథశర్మ మహాభారతంపై రాసిన పరిశోధనాత్మక గ్రంథం 'భారతంలో బంధాలు'. మహాభారతం మీద, సమాజ శాస్త్రంపైన తెలుగులో వెలువడిన మొట్టమొదటి గ్రంథం ఇది. మహాభారతం కాలంనాటి వివాహాది ఆచార వ్యవహారాలు, సామాజిక జీవనం, నాటి సంస్కృతి సంప్రదాయాలపై సవివరంగా రాశారు రచయిత. ఈ గ్రంథంలో 12 అధ్యాయాలున్నాయి. పరిచయంతో మొదలై వర్ణవ్యవస్థ చాప్టర్‌తో ముగుస్తుంది. 'పరిచయం'లో భారతంలోని బంధాలు అనుబంధాల గురించి వివరించారు. సమాజానికి-వ్యక్తికీ, వ్యక్తికీ-వ్యక్తికీ, వ్యవస్థకూ-వ్యవస్థకూ మధ్యనున్న సంబంధం వంటి అనేక అంశాలను ఈ గ్రంథంలో చర్చించారు.

మానవ సమాజంలో కుటుంబం ఒక విశ్వజనీన వ్యవస్థ. ఇది అన్ని సమాజాలలోను, సమాజ పరిణామ క్రమంలోని అన్ని దశల్లోనూ కుటుంబ కట్టుబాట్ల గురించి, వివాహ వ్యవస్థ గురించి విశ్లేషించారు. మానవ సమాజ తొలి దశలో పురుషునికన్నా ఆధిక్యంగా వున్న స్త్రీ... మహాభారత కాలంనాటికి అన్ని రకాలుగా అణచివేయబడింది. పురుషాధిక్యత పతాకస్థాయికి చేరింది. 'స్త్రీలు- వారి స్థితిగతులు' చాప్టర్‌లో ఈ విషయాలను విపులంగా చర్చించారు. అలాగే వర్ణవ్యవస్థను గురించి కూడా. వర్ణం అంటే రంగు. మరి... శరీరఛాయకు వర్ణవ్యవస్థకు సంబంధం ఏమిటి? సంబంధం లేకపోతే ప్రాచీనకాల వర్గ వ్యవస్థకు 'వర్ణవ్యవస్థ' అని పేరెందుకొచ్చింది? అనే విషయాలపై జి.ఎస్.ఘుర్యే, ఎన్‌కె దత్, ఎస్‌సి రాయ్ వంటి ప్రఖ్యాత సమాజ శాస్త్రవేత్తలు చర్చించిన పలు అంశాలను ఇందులో క్రోడీకరించారు. బంధాలకు ముఖ్యం వివాహ వ్యవస్థ. ఈ కాలంలో వివాహానికి సంబంధించి అనేక విధి విధానాలు, కట్టుబాట్లు ఏర్పడ్డాయి. దీనికి సంబంధించి- 'వివాహము- దాని ఆవిర్భావము, భాగస్వామి ఎంపిక పద్ధతులు, వివాహంలో విధి, నిషేధాలు, బహుభార్యత్వం, బహుభర్తృత్వం, నియోగాలు, పెళ్లిసందడి'- మొత్తం ఈ ఏడు చాప్టర్లలో వేదకాలం నుండి మహాభారత కాలం నాటికీ కొనసాగుతూనే వున్న విధానాలతో పాటు ఈకాలంలో కొత్తగా పుట్టుకొచ్చిన విధి నిషేధాలను, శాసనాలు, అనుశాసనాల్లో లభ్యమైన ఆధారాలను రచయిత జగన్నాథశర్మ ఈ గ్రంథంలో వివరించారు. ఈ పుస్తకం చదవడం మహాభారతాన్ని మరో కోణంలో అర్థం చేసుకోడానికి ఉపకరిస్తుంది. ఈ వివరాలన్నిటినీ సేకరించడంలో రచయిత కృషితో పాటు ఆయా అంశాలపై ఆయనకున్న పట్టు కనిపిస్తుంది. మహాభారతాన్ని అర్థం చేసుకోడానికి ఈ గ్రంథం ఒక గైడ్‌గా ఉపయోగపడుతుంది.

రచన : డాక్టర్ కడియాల జగన్నాథశర్మ,
పేజీలు : 214
వెల : 150
ప్రతులకు : అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు, రచయిత, 12-11-1346/ఎ, బౌద్ధ నగర్, సికింద్రాబాద్- 61,
ఫోన్ : 9949353846



- రాజాబాబు కంచర్ల

ఉత్తరాంధ్ర కవుకు దెబ్బలు

చరిత్ర రూపుదిద్దుకున్న కాలం నుంచీ ఇప్పటి వరకూ దగా పడుతున్నది, దోపిడీ, పీడనలకు గురౌతున్నది ఉత్తరాంధ్ర ప్రాంతం. అక్కడి కవులు, కథకులు, కళాకారులు అదే విషయాన్ని బలమైన ధిక్కార స్వరాలతో నినదిస్తున్నారు. పాలకులను నిలదీస్తున్నారు. అదే వరవడిలో వచ్చిన కొత్త కథల సంకలనం 'కవుకు దెబ్బలు'. రచయిత పాలకొల్లు రామలింగస్వామి. కొన్ని గాయాలు బయటకు కన్పించవు. కానీ లోలోపల ప్రాణాలు పోతాయన్నంత బాధను కలిగిస్తాయి. ఇలాంటి దెబ్బలనే ఉత్తరాంధ్ర మాండలికంలో కవుకు దెబ్బలు అని వ్యక్తీకరిస్తారు. వృత్తి రీత్యా రామలింగస్వామి ఉపాధ్యాయుడైనా సామాజిక నిబద్ధత గలిగిన రచయితగా ఈ కథలు ఆయనని పాఠకుల ముందుంచుతాయి. వ్యాపార కళలకు, వ్యాపార కథలకు ఎప్పుడూ దూరంగా ఉన్న ఉత్తరాంధ్ర తెలుగు కథాసాహిత్యానికి ఇప్పటికీ దిశానిర్దేశం చేస్తూనే ఉంది. గుర జాడ, రావిశాస్త్రి, చాసో, బలివాడ, భూషణం, కారా నుంచి ఇప్పటితరం అట్టాడ, గంటేడ, మల్లిపు రం... ఇలా ఎంతో మంది కథకులు తెలుగు కథను ఉత్తమాంధ్ర కథగా తీర్చిదిద్దారు, దిద్దుతున్నారు. వారి ప్రేరణతో రామలింగస్వామి రాసిన కథలు ఇలా ఒక సంపుటిగా వచ్చాయి. ఇందులో మొత్తం పద్నాలుగు కథలున్నాయి. ప్రపంచీకరణ ఉచ్చులో నేటి జీవన విలువలు, జీవన దృశ్యాలు ఎలా చిద్రమైపోతున్నాయో ఈ కథల్లో వివరించారు. దీని ఫలితంగా వచ్చిన ఇంటర్నెట్ సంస్కృతి యువతను ఏ దిశగా నడిపిస్తోందో ఈ పుస్తకంలోని 'వికృత క్రీనీడ' కథ స్పష్టం చేస్తోంది. ఈ పుస్తకానికి మకుటంగా ఉన్న 'కవుకు దెబ్బలు' కథ విలక్షణ మైనది. తోటపల్లి ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితుడైన చిన్న రాజు పట్నం వచ్చి తాను తిన్న ఎదురుదెబ్బలు బయటకు కన్పించని గాయాల బాధల పాటల పల్లవి ఈ కథనం.

రచయిత : రామలింగస్వామి
పేజీలు : 148, **ధర:** 130/-
ప్రతులకు : ప్లాట్ నెం. 5-9, పార్వతీ నగర్, పార్వతీపురం- 535501 విజయనగరం జిల్లా
సెల్ : 9441416049

నగరీకరణ వేగవంతం కావాలంటే పల్లెలు, వాటిని ఆవరించి ఉన్న ప్రకృతి విధ్వంసం జరగాలి. ఆవైపే ప్రపంచబ్యాంకు అభివృద్ధి నమూనా పేరుతో పాలకుల అడుగులు వడివడిగా పడుతున్నాయని వివరించే కథ ' ఒక లోతట్టు ప్రాంతం.. బంగారు భూమి కథ'. వార్ధక్యం శాపంగా మారి కన్నకొడుకులే కాలయములై బతికుండగానే తల్లిని స్మశానంలో వదిలేసే హీనత్వాన్ని, ఆమెను ఆదుకునే మానవత్వ హృదయాన్ని కళ్లముందుంచిన కథ ' ఆ చేతులిక విశ్రమించవు'. సమాజంలో క్షేత్రస్థాయిలో పనిచేసే ఏ.ఎన్.ఎమ్‌ల వంటి ఉద్యోగినుల అసహాయ స్థితికి అద్దం పట్టే కథ 'నిత్య గాయాల కడలి'. ఉపాధి కరువై ఊరిని విడిచి వలసవెళ్లి అక్కడ ప్రమాదంలో మృతి చెందిన కొడుకు, కోడలు మిగిల్చిన విషాదాన్ని దిగమింగుకుంటూ మనవరాలి కోసం జీవిస్తున్న వృద్ధుల దయనీయ గాథ 'మనిషి ధర్మం' , నిర్భయ ఘటన నేపథ్యంలో 'హత విధీ', రైతులు- మత్స్య కారుల మధ్య జరిగే వివాదాన్ని ప్రతిబింబించే 'రేపటి బతుకు కోసం', స్వర్ణకారుల జీవన విషాదాన్ని వివరించే అరుదైన కథ 'గాలి వాన' ఇలా ఈ సంపుటిలో అన్ని కథలూ చదివి స్తాయి. ఆలోచింపజేస్తాయి. రచయితలుగా, పాఠకులుగా ఎవరు ఎటువైపు నిలవాలో స్పష్టం చేస్తాయి.

- బెందాళం క్రిష్ణారావు

స్ఫూర్తి

హ్యాట్సాఫ్ మార్విన్

గవర్నర్ పదవిలో ఉన్న ఓ వ్యక్తిని ఢీకొనడమంటే మామూలు విషయం కాదు. ఆయనపై ఆరోపణలు చేయడానికే పక్కా ఆధారాల్ని వెతుక్కోవాలి. అంతకంటే ముందు... అవి లైంగిక వేధింపుల ఆరోపణలైతే చాలా తెగువుండాలి. మేఘాలయ జర్నలిస్ట్ రీకైంతీ మార్విన్ అటువంటి వార్త రాయడమే కాదు ఆ వ్యక్తి గవర్నర్‌గిరీనీ కోల్పోయేంత సంచలనం సృష్టించింది. పిఆర్‌వో పోస్టుల ఇంటర్వ్యూల పేరిట యువతుల్ని వేధించిన ఆరోపణల్లో చిక్కుకున్న మేఘాలయ మాజీ గవర్నర్ షణ్ముఖనాథన్ వార్త వెనుకున్న యువ జర్నలిస్ట్ మార్విన్. నిన్నమొన్నటి వరకు ఆమె ఓ సాధారణ మహిళా జర్నలిస్టు. పత్రిక చిన్నదైనా జర్నలిజం శక్తిని నమ్ముకుని.. తప్పు చేసేవాడు ఎంత పెద్ద పదవిలో ఉన్నా నిజాన్ని నిర్భయంగా వెలికి తీయాలని దూకుడుగా ముందడుగేసింది.


Employees ask Modi to remove M'laya Guv

'Governor's House has turned into Young Ladies Club'

మేఘాలయ హైల్యాండ్ పోస్ట్ పత్రికకు చెందిన రిపోర్టరు రీకైంతీ మార్విన్. మార్విన్ ఒక బిడ్డకు తల్లి. ఒక వైపు జర్నలిస్ట్‌గా విధులు నిర్వహిస్తూనే మరోవైపు తన కొడుకుతో గడపడానికి ఎక్కువ సమయం కేటాయించాలనుకుంది. అదే సమయంలో షిల్లాంగ్ రాజ్‌భవన్‌లో పిఆర్‌ఓలు కావాలంటూ 2015లో నోటిఫికేషన్ పడింది. ఆ ఉద్యోగమైతే తనకు కాస్త వీలు దొరుకుతుందనే ఆలోచనతో దరఖాస్తు చేసింది. రోజులు గడుస్తున్నా పిలుపు రాలేదు. ఏడాది తర్వాత 2016 అక్టోబర్‌లో పిఆర్‌వోల దరఖాస్తు జాబితాను బయటికి తీసి అమ్మాయిలందరితోపాటు ఐదుగురు అబ్బాయిలను మాత్రమే షార్ట్‌లిస్ట్ చేశారు. వీరిలో మార్విన్ కూడా ఒకరు. లిస్టుని బట్టే విషయాన్ని అంచనా వేసింది. వీరందరినీ నవంబరు 8న ఇంటర్వ్యూకు పిలిచారు. వారిలో నుండి ఐదుగురు అమ్మాయిలను, ఇద్దరు అబ్బాయిలను మాత్రమే తుది జాబితాకు ఎంపిక చేశారు. సెలక్ట్ అయిన అభ్యర్థులను మరో రౌండ్ ఇంటర్వ్యూకు రావాలని చెప్పారు. ఈ ఎంపిక ప్రక్రియను రాజ్‌భవన్ ఉద్యోగులు 'ఐ వాష్'లా చేసేశారని తెలుసుకుంది. ఇద్దరు మహిళా అభ్యర్థులకు డిసెంబరు 7న స్వయంగా గవర్నరే ఫోన్ చేసి మీరు సెలక్ట్ అయ్యారని, చివరి ఇంటర్వ్యూకు రేపు రావాలని కోరాడని మార్విన్‌కు కొందరు చెప్పారు.

రిపోర్ట్ ఇలా..

ఇంటర్వ్యూ విషయం కదిలించాలని అనుకున్న మార్విన్ లైంగిక వేధింపుల విషయం తెలిసి షాక్ తింది. ఏం జరిగిందనే విషయాన్ని ఆమే స్వయంగా తెలుసుకునేందుకు అభ్యర్థులను కలిసింది. ఆరోపణలు నిరూపించేందుకు ఆధారాలు కష్టమని తెలిసినా ఆ విషయాన్ని అక్కడితో విడిచిపెడితే మరిన్ని తీవ్ర పరిణామాలుంటాయని గ్రహించిన మార్విన్ ఇన్వెస్టిగేషన్ రిపోర్టింగ్ కొనసాగించింది. అలా అభ్యర్థినులను కలసింది. వాళ్లు చెప్పిన వివరాల ప్రకారం... ఇంటర్వ్యూ కోసం రాజ్‌భవన్‌కు సాయంత్రం 7 గంటలకు చేరిన ఒక అమ్మాయికి అప్పటికే మరో అమ్మాయి వచ్చినట్లు కార్యాలయంలోని ఎంట్రీ బుక్‌లో చూసింది. తనను ఎలాంటి ప్రశ్నలు అడుగుతున్నారో, సమాధానాలు ఎలా చెప్పుందో అనే ఆందోళన ఆమెలో మొదలైంది. ఇంతలో లోపలికి రావాలంటూ పిలుపు అందింది. గవర్నర్ చాంబర్‌లోకి అడుగుపెట్టిన ఆమెకు ఊహించని సంఘటన ఎదురైంది. సిబ్బంది ఎవరూ లేకపోవడంతో కొద్దిసేపు అక్కడ ఏమి జరుగుతుందో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. కొంచెం తేరుకుని వాస్తవాన్ని గ్రహించే సరికి షణ్ముఖనాథన్ తనను

పత్రిక ఎడిటర్‌తో రీకైంతీ సమాలోచనలు

దగ్గరకు తీసుకుని బుగ్గపై ముద్దు పెట్టుకున్నాడని మార్విన్‌కు చెప్పింది. అది అర్థమయ్యేలోపే ప్రశ్నలు వర్షం కురిపించాడని, నీకు బాయ్‌ఫ్రెండ్ ఉన్నాడా? నీవు ఓ హీరోయిన్‌లా ఉన్నావంటూ ఇబ్బంది పెట్టాడని.. ఇంటర్వ్యూ పూర్తి అయిందని చెప్పడమే ఆలస్యం క్షణాల్లో బయటికి వచ్చేసిందని.. వివరించే సరికి మార్విన్ నివ్వెరపోయింది. గతంలోనూ ఆయనపై ఇలాంటి ఆరోపణలు ఎన్నో విన్నది మార్విన్. అప్పట్లో తన దగ్గర ఎలాంటి ఆధారాలు లేనందున ఏమీ చేయలేకపోయింది. ఈ విషయంపై మరో అభ్యర్థినిని అడిగితే తన విషయంలోనూ అలాగే ప్రవర్తించాడని చెప్పడంతో ఇక ఎలాగైనా వాస్తవాలను ప్రపంచానికి తెలపాలని నిర్ణయించుకొంది. మొదట ఈ విషయాన్ని తన పత్రికా ఎడిటర్ దృష్టికి తీసుకెళ్లింది. తన దగ్గరున్న చాట్ మెసేజ్‌లు, ఇంటర్వ్యూ లెటర్లు, రాజ్‌భవన్‌లోని ఇంటర్వ్యూ జాబితాలాంటి సాక్ష్యాలను ఇతర మీడియా వారందరికీ అందజేసింది. కానీ వారు ఇలాంటి సాక్ష్యాలతో గవర్నరుకు వ్యతిరేకంగా వార్తలు రాసేందుకు ఇష్టపడలేదు. స్టేట్ ఉమెన్ కమీషన్ వాళ్లయినా సపోర్టు చేస్తారనుకుంటే నేషనల్ ఉమెన్ కమీషన్ నుంచి మాకు ఆర్డరు రాలేదన్నారు. చివరికి సాక్ష్యం చెప్పేందుకు బాధితులు కూడా ముందుకు రాలేదు. పరువు నష్టం కేసులు, అరెస్టులు భయాలు వెన్నాడాయి. కానీ మార్విన్ మాత్రం ఈ విషయంలో వెనుకంజ వేయదలచుకోలేదు. 2017 జనవరి 24న షణ్ముఖనాథన్‌కు వ్యతిరేకంగా 'మేఘాలయ గవర్నరు ఎక్యూజ్డ్ ఆఫ్ మోలెస్టింగ్ జాబ్ క్యాండిడేట్' అనే పేరుతో కథనం ప్రచురితమైంది. అందులో ఇప్పటికే రాజ్‌భవన్‌లో ఇద్దరు పిఆర్‌వోలు ఉన్న సంగతి కూడా ప్రస్తావించారు. ఈ వార్త రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ వార్తతో రాజ్‌భవన్ ఉద్యోగుల్లో కదలిక మొదలైంది. గతంలోనూ రాజ్‌భవన్ మహిళా ఉద్యోగినులపై ఎన్నోసార్లు లైంగిక వేధింపులు జరిగాయని, షణ్ముఖనాథన్ రాజ్‌భవన్‌ను 'యంగ్ లేడీస్ క్లబ్'గా మారిందని, తక్షణమే గవర్నర్‌ను పదవి నుండి తొలగించాలంటూ ప్రధానికి లేఖ పంపారు. దీంతో ప్రధాని కార్యాలయం గవర్నర్‌ను వివరణ కోరింది. తన మనవరాలితో సమానంగా భావించి వారిని దగ్గరకి తీసుకుంటే దానిని మీడియా వక్రీకరించిందని తనను తాను సమర్థించుకునే ప్రయత్నం చేశాడు. అయినా తనపై తీవ్రంగా ఆరోపణలు వెల్లువెత్తడంతో పాటు మహిళా, పౌర సంఘాలు ఉద్యమాలు ఉధృతం చేయడంతో ఎట్టకే లకు గవర్నర్ పదవికి రాజీనామా చేశాడు. ఈ విష యంలో వాదనలు, వివరణలు ఎలా ఉన్నా గవర్నర్ స్థాయి వ్యక్తికి వ్యతిరేకంగా సాహసోపేతమైన వార్త రాసిన మార్విన్‌కు సెల్యూట్ చేయాల్సిందే.

పెసరపప్పు బర్ఫీ

కావాల్సిన పదార్థాలు

పెసరపప్పు-కప్పు
చక్కెర-కప్పు
కోవా-కప్పు
నెయ్యి-ముప్పావు కప్పు
కిస్‌మిస్-కొంచెం

తయారీ విధానం

పెసరపప్పును కడిగి 3 గంటలసేపు నానబెట్టుకోవాలి. తరువాత నీటిని వంపేసి మిక్సీలో వేసి పేస్ట్ చేసుకొని పెట్టుకోవాలి. తర్వాత బాణలిలో నెయ్యి కరిగించి అందులో పెసరపప్పు ముద్ద వేయాలి. తర్వాత గ్యాస్ సిమ్‌లో పెట్టి మధ్య మధ్యలో కలుపుతూ ఉండాలి. పెసరపప్పు ముద్ద ఉడికే కొద్దీ రంగు మారటమేగాక కమ్మటి వాసన కూడా వస్తుంది. అప్పుడు దింపేయాలి. తర్వాత మరో బాణలిలో కోవాను తీసుకుని గ్యాస్ మీద పెట్టాలి. అది కొద్దిగా వేడయ్యాక ముందుగా చేసుకున్న పెసరపప్పు ముద్దను కలపాలి. ఈ మిశ్రమం దగ్గరగా చిక్కబడేలోగా చక్కెర పాకం సిద్ధం చేసుకోవాలి. అది ఎలా చేయాలంటే చక్కెరలో కప్పు నీళ్లు పోసి గ్యాస్ మీద పెట్టాలి. అది కరిగి లేతపాకం రాగానే దింపేసి కోవా మిశ్రమంలో కలపాలి. పూర్తిగా చిక్కబడ్డాక దింపేసి ఓ పళ్లెంలోకి తీసుకుని ముక్కల్లా కోసి కిస్‌మిస్‌తో అలంకరించాలి.

అరటి బర్ఫీ



కావాల్సిన పదార్థాలు

పండిన అరటిపండ్లు-6
కొబ్బరిపాలు-ముప్పావు కప్పు
పంచదార-అరకప్పు
బ్రౌన్ షుగర్-అరకప్పు
ఉప్పు-చిటికెడు

తయారీ విధానం

ముందుగా తొక్కతీసిన అరటిపండ్లని కొబ్బరి పాలతో కలిపి మిక్సీలో వేసుకుని మెత్తని గుజ్జులా తయారు చేసుకోవాలి. తర్వాత సిమ్‌లో ఉంచిన గ్యాస్‌పై బాణలి పెట్టి అందులో సిద్ధమైన గుజ్జును వేసి అడుగంటకుండా గరిటెతో కలుపుతూ బాగా చిక్కబడనివ్వాలి. తర్వాత రెండు రకాల పంచదారల్ని, ఉప్పుని కలిపి బాగా గట్టిపడేవరకూ ఉంచాలి. దాన్ని ఒక నెయ్యి రాసిన పళ్లెంలో బోర్లించి సమంగా చేయాలి. చల్లారిన తర్వాత కేకు ముక్కల్లా కట్ చేసుకోవాలి.

కొబ్బరి రాగి బర్ఫీలు

కావాల్సిన పదార్థాలు

రాగిపిండి-కప్పు
కొబ్బరి తురుము-కప్పు
బెల్లం తరుగు-ఒకటిన్నర కప్పు
నెయ్యి-అరకప్పు
చక్కెరపొడి-కొద్దిగా

తయారీ విధానం

ముందుగా బాణలిలో రాగిపిండిని దోరగా వేయించుకొని పక్కన పెట్టుకోవాలి. తర్వాత అడుగు మందంగా ఉన్న గిన్నెలో బెల్లం తరుగు వేసి అది మునిగేలా నీళ్లు పోసి గ్యాస్ మీద పెట్టాలి. తర్వాత బెల్లం కరిగి లేతపాకం రాగానే అందులో కొబ్బరి తురుము, రాగిపిండి వేసి బాగా కలపాలి. మధ్య మధ్యలో నెయ్యి వేస్తూ కలుపుతూ ఉంటే కాసేపటికి మిశ్రమం బాగా చిక్కబడుతుంది. తర్వాత నెయ్యి రాసిన పళ్లెంపై ఆ మిశ్రమాన్ని పోయాలి. తర్వాత దానిపై చక్కెరపొడి చల్లి, నచ్చిన ఆకారంలో ముక్కలు కోస్తే రెడీ.

పల్లీల బర్ఫీలు

కావాల్సిన పదార్థాలు

పల్లీలు-ఒకటిన్నర కప్పు
కొబ్బరి తురుము-అరకప్పు
చక్కెర-రెండున్నర కప్పులు
నెయ్యి-ముప్పావు కప్పు
పాలు-కప్పు
జీడిపప్పు, కిస్‌మిస్ పలుకులు-కొన్ని

తయారీ విధానం

ముందుగా పల్లీలను గంట ముందు నీళ్లలో నానబెట్టుకోవాలి. తరువాత పల్లీల్లో నీటిని వంపేసి కొబ్బరి తురుము కలిపి మిక్సీలో వేసి పేస్ట్ చేసి పెట్టుకోవాలి. తర్వాత బాణలిలో చక్కెరతో బాటు పాలు పోసి గ్యాస్ మీద పెట్టాలి. చక్కెర కరిగి పాలు మరుగుతున్నప్పుడు ముందుగా చేసి పెట్టుకున్న పల్లీల మిశ్రమాన్ని, నెయ్యిని వేయాలి. గ్యాస్ సిమ్‌లో పెట్టి మధ్య మధ్య తిప్పుతూ ఉంటే కాసేపటికి అది దగ్గరకు అవుతుంది. తర్వాత దించేయాలి. ఈ మిశ్రమాన్ని నెయ్యి రాసిన పళ్లెంలోకి తీసుకుని నచ్చిన ఆకారంలో ముక్కల్లా కోసి వాటి పైన జీడిపప్పు, కిస్‌మిస్ పలుకులు పెడ్తే పల్లీ బర్ఫీ రెడీ.

గుర్తించండి?

పిల్లలూ! ఇక్కడున్న కొలనులో ఒక కొంగ కనిపిస్తోంది కదా. ఇక్కడే ఒక మొసలి కూడా దాగుంది. అది ఎక్కడుందో గుర్తించి సున్నా చుట్టేయండి.

లిటిల్ స్టార్

హాయ్ ఫ్రెండ్స్.. నేనొక స్టార్‌ని! ఇది నా చిన్ననాటి ఫోటో ఇంతకీ నేనెవరో చెప్పండి?

జ : అమీ జాక్సన్

దారి కనిపెట్టండి

ఇక్కడ ఒక కార్ కనిపిస్తోంది కదా! ఇది కింద వున్న పార్కింగ్ ప్రదేశానికి వెళ్లే దారిని కనిపెట్టండి.



పదాలు పూరిద్దాం

ఇక్కడ కొన్ని జంతువులు, కీటకాలు, వస్తువుల బొమ్మలున్నాయి. అయితే వాటి ఇంగ్లీష్ పేర్లలో ఒక్క అక్షరం మిస్సయింది. ఆ అక్షరాన్ని కలిపేస్తే పదం పూర్తవుతుంది. అక్షరాల పట్టికలో వున్న అక్షరాలు బొమ్మల ఆధారంగా మిస్సయిన అక్షరాన్ని గుర్తించి ఖాళీలో నింపేయండే!

_ow


_pple

_ee

_uck

_lephant

జ: cow, bee, apple, duck, elephant

ఏనీడ ఎవరిది

ఇక్కడ కొన్ని వస్తువులు జంతువులతో పాటు వాటి నీడలని వుంచాం. ఏ నీడ ఎవరిదో గుర్తించి వాటిని జతచేయండి.



చుక్కలు కలపండి





పచ్చ అనకొండ

పిల్లలూ! పాములో అతిపెద్దజాతి ఏదో మీకు తెలిసే వుంటుంది. అది అనకొండ అని మీరు సరిగానే గుర్తించినా వాటి గురించి ఎక్కువ మందికి తెలియని కొన్ని నిజాలూ వున్నాయి. నాలుగు రకాలుగా వుండే ఈ అతిపెద్ద పాము జాతిలో కొన్ని ప్రత్యేక లక్షణాలని కలిగుంది గ్రీన్ అనకొండ. ప్రపంచవ్యాప్తంగా అతి పొడవైన, అతి బలమైన పాములుగా గుర్తించబడ్డాయి.

◆ ఇవి లేత ఆకుపచ్చ రంగుపై నల్లని వలయాలని కలిగుంటాయి.

◆ ఇవి దక్షిణ అమెరికాలో ఎక్కువగా కనిపిస్తాయి.

◆ 30–70కిలోల బరువుండే ఈ పాములు వేగంగా ఈదగలవు.

◆ పదిహేడు అడుగుల పొడవున వుండే ఇవి అందరూ అనుకునేలా విషపూరితమైనవి కాదు.

◆ వేటాడే సమయంలో వాటి బలమైన శరీరంతో చుట్టేసి ఊపిరాడకుండా చేసి చంపుతాయి.

◆ వాటికి ప్రమాదం వున్నప్పుడు మాత్రమే మనుషులని చంపుతాయి.

◆ మనిషి అలికిడి వినగానే ఇవి పారిపోయేందుకు ప్రయత్నిస్తాయని కొన్ని పరిశోధనల్లో తేలింది.

◆ ఇవి నేలపై కంటే నీటి పరీవాహక ప్రాంతాల్లో ఎక్కువగా సంచరిస్తాయి.

◆ చేపలు, తాబేళ్ళతోపాటు పందులు, జింకలని ఇష్టంగా లాగించేస్తుంటాయి.

◆ ఇవి చాలా అరుదుగా మాత్రమే పెద్ద జంతువులని వేటాడతాయి.

◆ వాటిని పూర్తిగా తినేంతవరకు ఇతర జంతువుల జోలికి వెళ్లవు.

◆ వీటి ఎదుగుదల వాటి జీవితకాలం పెరుగుతూనే వుంటుంది.

◆ మగవాటి కంటే ఎక్కువ పొడవుండే ఆడ అనకొండ సంవత్సరానికి ఒకసారి 20–40 పిల్లలకి జన్మనిస్తుంది.

◆ అన్ని జంతువుల్లా ఇవి వాటి పిల్లల్ని అంటిపెట్టుకుని వుండవు.



◆ పిలల్ని స్వేచ్ఛగా వదిలేస్తాయని కొన్ని పరిశోధనల్లో వెల్లడైంది.

◆ వీటి సంఖ్య ఎక్కువగానే వున్నా వస్తు తయారీలో వీటి చర్మాన్ని ఉపయోగిస్తుండడంతో ఇవి ఎక్కువగా చంపబడుతున్నాయి.

పదవికాసం – 51

కూర్పు: రావెళ్ల

ఆధారాలు

అడ్డం

1. వసంత ఋతువు (3)
3. తీవ్రమైన కోపం (3)
7. తక్కువ, లోటు (2)
8. మట్టి (3)
9. బంధం (2)
13. కానుక (4)
14. ఒక పోరాట యోధుడు (4)
16. ఉపాయం (2)
17. రాజు (3)
18. గరిక (2)
21. ఆశ్చర్యం (3)
22. కలసికట్టుగా (3)

✿	1	2		✿	3	4		✿
5	✿		✿	6	✿		✿	✿
7		✿	8			✿	9	10
	✿	11	✿		✿	12	✿	
13				✿	14			
	✿		✿	15	✿		✿	
16		✿	17			✿	18	
✿	✿	19	✿		✿	20	✿	
✿	21			✿	22			✿

నిలువు

2. మేఘం (2)
4. చెట్టు మూలం (2)
5. చులకన చేయు (6)
6. ఊడిపోయిన మట్టి పెళ్ళ (3)
10. ఒకరాగం, సినిమా కూడా (6)
11. చక్రవర్తి (3)
13. అమితంగా మాట్లాడటం (3)
15 ఒక నది (3)
19. పొంగు (2)
20. బెల్లంతో చేసిన ఒక చిక్కని ద్రవం (2)

సుడోకు

1	3	5	9	4	6	2	7	8
2	4	8	7	3	5	9	1	6
6	7	9	8	1	2	3	4	5
3	2	6	1	8	7	4	5	9
7	9	4	2	5	3	6	8	1
5	8	1	4	6	9	7	2	3
8	5	2	3	9	4	1	6	7
9	6	7	5	2	1	8	3	4
4	1	3	6	7	8	5	9	2

5					4			6
			5	7				
2		7						
	9	5		2	1			3
		6	3		8		5	9
	7							4
6				3		8		
8			4	1				5
	5	4	8	6				

గతవారం జవాబులు

✿	1 చ	2 ర	క	✿	3 ది	4 గు	లు	✿
5 చె	✿	క్రి	✿	6 వై	✿	రి	✿	✿
7 కు	క్క	✿	8 లే	ఖ	నం	✿	9 దే	10 రా
ము	✿	11 అ	✿	రి	✿	12 అ	✿	లి
13 కి	న్న	రు	డు	✿	14 జ	డి	వా	న
రా	✿	వు	✿	15 గు	✿	దం	✿	సు
16 యి	హా	✿	17 నీ	రు	ల్లి	✿	18 జా	మ
✿	✿	19 త్యా	✿	వు	✿	20 కా	✿	ము
✿	21 కా	గి	తం	✿	22 న	ద	త	✿

నిటారు అరణ్యం



అడవులు అడ్డంగా విస్తరించాలి కదా ఇలా నిలువుగా ఎదిగి పోతున్నాయేంటని అనుకుంటున్నారా..? దీన్నే వర్టికల్ ఫారెస్ట్ అంటారు. నిటారు అడవి అనుకోవచ్చు. పండ్లు, పూలు కాస్తాయి కొన్ని. కాలుష్య కోరల్లోనున్న నగరాలకు కాసింత ఆక్సిజన్ అందిస్తాయి మరి కొన్ని. ఎత్తైన భవంతులను రకరకాల లతలు, మొక్కలు, వృక్షాలతో నింపేసి ఊపిరాడిస్తారు. ఇక్కడ మీరు చూస్తున్న భవంతులు చైనాలోని నాంజిగ్‌లోవి. 2018 కల్లా పూర్తయ్యే ఈ హరిత భవనాలు ఆసియాలోనే తొలి వర్టికల్ ఫారెస్ట్‌కు జీవం పోస్తున్నాయి. రోజుకు 60 కేజీల ఆక్సిజన్‌ను అందించనున్నాయి. ఇటాలియన్ ఆర్కిటెక్ట్ స్టెఫానో బొయెరీ వీటి రూపకర్త. ఒకటి 656 అడుగులు, మరోటి 354 అడుగులుండే ఈ జంట భవనాలు 23 రకాలకు చెందిన 1000 చెట్లు, 2500 పొదలతో నిండిపోతాయి. పొడవాటి టవర్‌లో కార్యాలయాలు, మ్యూజియం, హరిత భవన నిర్మాణ కళ విద్యాలయం, రూఫ్‌టాప్ క్లబ్ ఉంటాయి. చిన్నదాంట్లో రూఫ్‌టాప్ పూల్, 247 గదులున్న హోటల్ ఉంటుంది. ఇటలీలోని మిలన్‌లో ఇలాంటి వాటినే స్టెఫానో రూపొందిస్తే అప్పుడే కట్టేశారు. స్విర్జర్లాండ్‌లోని లాసాన్నెలో కూడా ఈ వర్టికల్ ఫారెస్ట్‌లను త్వరలోనే చూడొచ్చు.





కాగితం చిత్రాలు

కాగితంపై కాదు పేపర్‌తో పెయింటింగ్ వేయడం మీకొచ్చా. కాగితాన్ని చుట్ట చుట్టి శిల్పం మడిచేయొచ్చా! రంగుల కాగితాలతో అద్భుత లోకాన్ని ఆవిష్కరించేయొచ్చు. ఒరిగామి, కిరిగామి, కుసుదామ, ఫిలిగ్రీ, క్విల్లింగ్ ఇలా ఒక్కో మడతలో ఒక్కో శైలి కాగితాల కళకు. ఈ కళకు కాణాచి అయిన జపాన్ నుంచి ఓ కలరింగ్ బుక్ కొని తెచ్చాడు వేస్నా రికిక్ తండ్రి. సెర్బియాకు చెందిన వేస్నా ఒరిగామితో మొదలుపెట్టి క్విల్లింగ్ వరకూ పేపర్ ఆర్ట్ ఆమె చేతుల్లో నలిగింది. అలా ఈ కాగిత సిత్రాలు చుట్టుకున్నాయి.



Check List

Book Number	KNSR02B157	Date	03/09/22
Front Cover	yes	Back Cover	yes
Blank Pages	NO		
Missing Pages	NO		
Prepared By	Mounika	Cutting By	Mouni
Scanned By	pradeep	Pages	29